# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 18, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




# ఇది ప్రజా ప్రభుత్వం

**పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**అర్హులందరికీ అభయహస్తం గ్యారెంటీ పథకాలు అమలు**

**అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాల నిర్మాణం**

**తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం**



2 లో..

ఖమ్మం బ్యూరో సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం ఉదయం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలను ఉద్దేశించి తన సందేశాన్ని తెలియజేసారు. రైతాంగం, కూలీలు భూమి కొరకు, భుక్తి కొరకు భూ పోరాటాలు చేసి, నిజాంప్రభుత్వ సాయుధ రజాకార్లను ఎదురించారని, నిజాం సంస్థానాన్ని సమాఖ్య భారతదేశం ప్రజా పాలనలో భాగంగా చేయుటకు ఎన్నో పోరాటాలు జరిగాయనీ, ఖమ్మం జిల్లాకు కూడా



2 లో..

## అణచివేత వ్యతిరేక పోరాటానికి

# మతం రంగు

**ముస్లిం వ్యతిరేక పోరాటంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ చిత్రీకర.. ..**

**సాయుధ పోరాట స్ఫూర్తితోనే భూసంస్కరణల అమలు.. ..**

**ఏచూరి స్ఫూర్తితో శాస్త్రీయ సామ్యవాదం కోసం పురోగమిద్దాం....**

**తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభలో సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ**

# రామలింగేశ్వరా నీ ఆస్తుల లోగుట్టు ఏంటి



2వ పేజీలో...

**లెక్కించలేనన్ని నిధులు**

**రికార్డులకే అందని భూములు నీ సొంతమా?**

**20 రోజులైనాలెక్కలు తేల్చడంలో అధికారుల తర్జన భర్జన ...**

**జాప్యం వెనక ఆంతర్యం ఏమిటి ...**

**కబ్జా కోరులతో ఎండోమెంట్ అధికారులు కుమ్మక్కయ్యారా..?**

చింతకాని, ప్రభాతవార్త

వందనంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం భూముల లెక్కలు చేర్చడంలో ఎండోమెంట్ రెవెన్యూ అధికారులు మీనమేషాలు లెక్క పెడుతున్నారు... స్వామివారి ఆస్తులు అన్యాక్రాంతమైన భూముల విషయమై లెక్క తేల్చేందుకు అధికారులు సిద్ధంగా లేకపోవడంతో ఈ వ్యవహారంలో లోగుట్టు ఏంటనే విషయమై ప్రజల్లో చర్చ జరుగుతుంది... స్వామివారికి లెక్క వేయలేనని ఆభరణాలు నిధులు రికార్డులలో లెక్కలేనన్నీ భూములు ఉన్నాయా? ఎందుకు ఆలస్యం అవుతున్నదా అన్న ఆశ్చర్యపూ సందేహాలు వెల్లడవుతున్నాయి.. ఒక డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ పరిధిలో దేవుని మాన్యం కు ఆస్తులకు రక్షణ కల్పించలేని దుస్థితి పై ప్రజల్లో ఆక్షేపనలతో కూడిన విమర్శలు వెలువెత్తుతున్నాయి..



2వ పేజీలో...

## ఏసిబి వలలో తహశీల్దార్, గిర్దావర్, ఆపరేటర్

తల్లాడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

15 కుంటల భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ. 10 వేలు డిమాండ్ చేయడంతో ఇష్టం లేని రైతు ఏసిబిను ఆశ్రయించడంతో ముగ్గురిని ఏసిబి డిఎస్పి ఆధ్వర్యంలో సిబ్బంది పట్టుకుని కేసు నమోదు చేశారు. ఏసిబి డిఎస్పి వై. రమేష్ వివరాల ప్రకారం..

## వివాహిత అనుమాన స్పద మృతి

సారపాక/బూర్గంపహాడ్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సారపాక పంచాయతీ మసీద్ ఏరియా లో ఓ మహిళ మృతి చెందడం సంచలనంగా మారింది. ఈ ఘటనపై ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారంసారపాక పంచాయతీ పరిధిలో మసీదు ఏరియాలో గత పది సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న శ్రీనివాసరావు నవ్య శ్రీ దంపతులకు ముగ్గురు పిల్లలు

**భర్తే చంపారంటూ తండ్రి పోలీసులకు ఫిర్యాదు**

**పూర్తిస్థాయి దర్యాప్తు చేపడుతున్నామని వెల్లడించిన ఎస్సై**

2లో...

## ఇది ప్రజా ప్రభుత్వం

### (మొదటి పేజీ తరువాయి..)

ఇట్టి పోరాటాలలో ప్రముఖమైన పాత్ర ఉందని తెలిపారు. ఆనాడు స్వామి రామానంద తీర్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ జమలాపురం కేశవ రావు మహనీయులు, కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ లాంటి అనేక మంది పోరాటంలో భాగస్వామ్యం అయ్యారని, రజాకార్లకు వ్యతిరేకంగా వీరొచితంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వామ్యం చేశారని, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. మాహాకవి దాశరథి ఖమ్మం జిల్లా నుంచి ప్రయాణం సాగించారని, ఆనాడు సంఘాల ఏర్పాటులో, గ్రంథాలయ ఉద్యమాలలో, రజాకార్లకు వ్యతిరేకంగా, వీరొచితంగా జరిగిన పొరాటంలో ఖమ్మంకు ప్రముఖ పాత్ర ఉందని, బొమ్మ కంటి సత్యనారాయణ రావు, రామ్ చందర్ రావు, శీలం సిద్ధారెడ్డి, నల్లమల్ల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్ అలీ, వెంగళరావు లాంటి అనేక ప్రముఖులు మన జిల్లా నుంచి ప్రముఖ పాత్ర పోషించారని, ఖమ్మం ప్రాంతం నుండి ఇమ్రోజ్ ఉర్దూ పత్రికా ఎడిటర్ అయిన షోయబ్ ఉల్లా ఖాన్ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా కలమెత్తి రజాకార్ల చేతిలో మరణించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయి నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకె గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. 2030 నాటికి లక్షా 98 వేల కోట్ల పెట్టుబడి తో 20 వేల మెగా వాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసి లక్షా 14 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించా లని లక్ష ్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇందిరా మహిళ శక్తి పథకం క్రింద మహిళా సంఘాల ద్వారా రెండు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద మన జిల్లాలో మొదటి విడత క్రింద 550 లబ్ధిదారులను ఎంపిక చేసి సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 128 రెసిడెన్షియల్ పాఠశాలలో 20 వేల 502 మంది విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం వసతి కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఇంగ్లీష్ మీడియం బోధనతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు,130 కోట్లతో వైద్యకళాశాల భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయనీ, 139 కోట్లతో 10 రెండు వరుసల రహదారిని 4 వరుసల రహదారులుగా విస్తరించడం జరిగిందనీ, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో లక్షా 38 వేల 790 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పన చేస్తున్నామని, దీని ద్వారా నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా, లంక సాగర్ ప్రాజెక్టులు, చిన్న నీటి వనరుల సాగునీటి సప్లిమెంట్ చేసేందుకు పాలేరు లింక్ కాలువ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. పర్యావరణ సమతుల్యత పాటించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి 2025 26 సంవత్సరంలో జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద 35 లక్షల 32 వేల మొక్కలు నాటడం లక్ష ్యంగా చర్యలు చేపట్టి, ఇప్పటి వరకు 29 లక్షల 68 వేల ఒక వంద మొక్కలు నాటడం జరిగిందనీ తెలిపారు. అంతకుముందు దేశ భక్తి గేయాలపై న్యూ విజన్ కాన్సెప్ట్ స్కూల్, టేకులపల్లికి చెందిన టీజీఎస్.డబ్ల్యూఆర్ ఎస్ గురుకుల బాలికల విద్యార్థినిలు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం గిరిజన సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, గురుకుల శాఖలు, మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, చేనేత జౌళి శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య, వ్యవసాయ, విద్యుత్, తదితర శాఖలు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్ లను డిప్యూటీ సి.ఎం. సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అణచివేత వ్యతిరేక పోరాటానికి మతం రంగు..

**ఖమ్మం, ప్రభాతవార్త :**

శాస్త్రీయ సామ్యవాదానికి తిరుగు లేదని సీపీఐ (ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ అన్నారు. మోడీ, షా, ఆర్ఎస్ఎస్ త్రిశూలంలా వ్యవహరిస్తూ మెజార్టీ ప్రజానీకాన్ని మత ప్రాతిపదికన విభజించాలని చూస్తున్నాయని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని సైతం వక్రీకరించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో బుధవారం రాత్రి నిర్వహించిన ఖి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభఖిలో బేబీ ముఖ్య వక్తగా హాజరయ్యారు. సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సభకు ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరులకు జోహార్లు తెలుపుతూ ఎంఎ బేబీ ప్రసంగించారు. దున్నే వానికి భూమి, భూసంస్కరణల అమలు సాయుధ పోరాట ఫలితం అని తెలిపారు. భూమిని తీవ్ర సమస్యగా చూపింది ఈ పోరాటమేనని చెప్పారు. సాయుధ పోరాట ఫలితంగానే కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో తొలుత భూ సంస్కరణలు అమలు అయ్యాయని, ఆ తర్వాతే దేశవ్యాప్తంగా విస్తరించారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఎక్కడ స్వాతంత్రం కోసం, నైజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడ లేదన్నారు. మోడీ, షాకు మాత్రమే రక్షణ మంత్రిగా వ్యవహరిస్తున్న రాజ్ నాథ్ సింగ్ వీర తెలంగాణ పోరాటానికి మతం రంగు పులుముతున్నారని ఆరోపించారు. ఎర్రజెండా ఉద్యమ కారణంగా... శ్రమజీవుల పోరాట ఫలితంగా తెలంగాణలోని నాటి ఫ్యూడల్ ప్రభుత్వం కూలిందన్నారు. ఎంతో మహత్తర చరిత్ర ఉన్న సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించటం ఎవరి తరం కాదన్నారు. నెహ్రూ ఏ మతాచారం ప్రకారం తనని ఖననం చేయొద్దని, నారాయణ గురు కులం, మతం లేదని అంటే మహాత్మా గాంధీ వర్క్ ఈజ్ వర్షిప్ ( పని దైవంతో సమానం) అన్న విషయాన్ని గుర్తు చేశారు. అన్ని మతాల ప్రజలు సహజీవనం చేస్తున్న దేశంలో ఆర్ఎస్ఎస్ విద్వేషాలను రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలని చూస్తుందన్నారు. గోల్వాల్కర్ ఖిబంచ్ ఆఫ్ థాట్స్ఖి పుస్తకంలో ముస్లిం, క్రిస్టియన్, కమ్యూనిస్టులను శత్రువులుగా పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో.. పార్టీ 24వ జాతీయ మహాసభల్లో తీసుకున్న నిర్ణయం మేరకు విశాల ప్రాతిపదికన ఎర్రజెండా ఉనికిని విస్తరింప చేయాలని పిలుపునిచ్చారు. శ్రామిక వర్గ నేతగా ఏచూరిని గుర్తుపెట్టుకోవాలి అద్భుతమైన అసాధారణ శ్రామిక వర్గ నేతగా సీతారాం ఏచూరి ని గుర్తుంచుకోవాలని ఎంఏ బేబీ అన్నారు. ఏచూరితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 14వ పార్టీ జాతీయ కాంగ్రెస్ లో బసవ పున్నయ్య ఇచ్చిన భరోసాతో సీతారాం ఏచూరి శాస్త్రీయ సామ్యవాదానికి తిరుగు లేదనే రీతిలో డ్రాఫ్ నెగ్గేలా చూశారన్నారు. మార్క్స్ , ఎంగిల్స్ ఖిప్యారిస్ కమ్యూన్ఖి విఫలం కావచ్చు కానీ ఖి కమ్యూన్ ఆఫ్ ఇండియాఖి విఫలం కాదని అణచివేతకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం నిరూపించిందని పేర్కొన్నారు. ప్రముఖ విద్యావేత్త ఐ వీ రమణారావు బేబీ ఉపన్యాసాన్ని తెలుగులోకి అనువదించారు. అంతకుముందు సీతారాం ఏచూరి పై నవతెలంగాణ, ప్రజాశక్తి ప్రచురించిన ఓ సోషలిస్ట్ ఆచరణ పథంఖి పుస్తకాన్ని బేబీ ఆవిష్కరించారు. పార్టీ రాజకీయ విద్యా విభాగం సభ్యులు ఖితెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంఖి జ్ఞాపికను బేబీకి అందజేశారు.

.. సాయుధ పోరాట వక్రీకరణ సాధ్యం కాదు: తమ్మినేని..

బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎంత ప్రయత్నించినా తెలంగాణ సాయుధ పోరాట వక్రీకరణ సాధ్యం కాదని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీని ఆయా పార్టీలు విద్రోహ దినం, విలీన దినం, విమోచన దినంగా పేర్కొంటున్నాయి అన్నారు. ఎవరెలా చెప్పినా సాయుధ పోరాటం ఎర్ర జెండా పోరాటం తప్ప మరి ఏదీ కాదన్నారు. నెహ్రూ సైన్యం కమ్యూనిస్టులను బలిగొనేందుకు వచ్చింది తప్ప నిజామును లొంగ తీసుకునేందుకు కాదన్నారు. ఒకవేళ లొంగ తీసుకునేందుకు వస్తే రాజ్ ప్రముఖ్ హోదా ఇచ్చేది కాదన్నారు. రూ. లక్షల విలువైన భరణాలు ప్రసాదించేది కాదని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా 3,000 గ్రామాలకు విముక్తి లభించిందని తెలిపారు. నెహ్రూ సైన్యాలు 4000 మంది కమ్యూనిస్టులను పొట్టన పెట్టుకున్న విషయాన్ని గుర్తు చేశారు. సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న తీరును ఖిఏనుగు గుడ్డివాళ్లఖి కథ ద్వారా వివరించారు. తెలంగాణలో ఎర్రజెండా ఎగురుతుంది అనే ఉద్దేశంతోనే నెహ్రూ సైన్యాలను పంపించినట్లు తెలిపారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, బుగ్గ వీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రమ్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎం. సుబ్బారావు, చింతల చెరువు కోటేశ్వరరావు, పి. సోమయ్య, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పార్టీ నాయకులు మాదినేని రమేష్, బండి పద్మ, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, మడుపల్లి గోపాలరావు, శీలం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు సదానందం నేతృత్వంలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన ఖిసాయుధ రైతాంగ పోరాట గీతాలుఖి ఆకట్టుకున్నాయి.

## రామలింగేశ్వరా... నీ ఆస్తుల లోగుట్టు ఏంటి ...

### (మొదటి పేజీ తరువాయి..)

జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న వందనం శ్రీరామలింగేశ్వర స్వామి ఆస్తుల లోగోట్టు పెరుమాళ్ళకి ఎరుక అన్న రీతిలో స్వామివారి భూములు ఆస్తులు ధృవీకరించడంలో అటు రెవిన్యూ ఇటు ఎండోమెంట్ అధికారులు మీనమేశాలు లెక్కబెడుతున్నారు. మూడు శతాబ్దాల నాటి పురాతన ప్రాస్నశ్య కలిగిన శ్రీ రామలింగేశ్వర స్వామికి ఏళ్ల నాటి నుండి దాతలు ఇచ్చిన భూములు మాన్యం కింద ఉన్నాయి.. అధికారిక రికార్డుల ప్రకారం 16. 1 0 కుంటల భూమి తో పాటు మరి రెండు గ్రామాల్లో స్వామివారి మాన్యం కింద మరో 10 ఎకరాల భూమి ఉన్నట్లు భక్తులైన ప్రజల మాట. అయితే ఎండోమెంట్ అధికారుల నిరక్ష ్యప్లు విధుల నిర్వహణ బాధ్యత రాహిత్యం తో స్వామివారి భూములు కొంతమంది ఆక్రమించుకొని దర్జాగా అనుభవిస్తున్న పరిస్థితి.. ఈ పరిస్థితిపై ప్రభాతవార్త పలు కథనాలను వెలుగులోకి తేవడంతో 20 రోజుల క్రితం భూములను సర్వే చేసేందుకు రెవెన్యూ ఎండోమెంట్ అధికారులు గ్రామానికి చేరుకొని సర్వే నిర్వహించారు. ఆనాటి నుండి నేటి వరకు రికార్డు పరంగా ఇప్పటివరకు భూములపై నివేదికను అందజేయడంలో నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్న తీరు ఆలయ భూముల వ్యవహారాల్లో స్వామివారి ఆదాయము నిధుల విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్న ఆక్షేపనలకు ఊతమిచ్చేదిగా మారింది. ముక్కంటి భూములపైనే కన్నేసి యమ దర్జాగా కబ్జా చేసుకొని అనుభవిస్తూ వస్తున్నా అధికారులకు మాత్రం ఏ మాత్రం చలనం లేకుండా పోయింది. స్వామి వారి భూముల అన్యాక్రాంతం పై అధికారుల కళ్ళు తెరిపించినప్పటికీ ఇంకా కళ్ళు తెరిచి చూసేందుకు కూడా భయపడుతున్న ఎండోమెంట్ శాఖ అధికారుల తీరు భక్తులను ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. వాస్తవానికి కబ్జా కోర్లు ఎవరు...దేవస్థానం భూమి ఎంత ఉంది ...ఆ దేవస్థానం భూమిలో ఎవరెవరు పాగా వేశారు అనేది తేల్చాల్సిన అధికారులే... మోనమే అన్నింటికీ సమాధానంగా ఆఫీసు గదుల్లో కూర్చుని సాకులు చెప్తు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఎండోమెంట్ యంత్రాంగం స్వామి వారి భూమి ఆక్రమించిన కబ్జాకోరులతో చేట్టపట్టలేసుకొని తిరుగుతూ రాజకీయ పలుకుబడి ఉపయోగించి ఇప్పటివరకు జరిగిన అక్రమాలపై బాధ్యతల నుండి తప్పించుకునేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గం పరిధిలో ఉన్న వందనం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వ్యవహారాలపై ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే విచారణ నిర్వహించి స్వామివారి భూములను దశాబ్దాల కాలంగా స్వామివారి కి చెందిన ఆదాయ వనరులు, భక్తులు సమర్పించిన నగలు వస్తువులపై నిజాయితీగా నిగ్గు తేల్చాలని స్వామివారి భక్తులు ప్రజలు కోరుతున్నారు.

## ఏసిబి వలలో తహశీల్దార్, గిర్దావర్, ఆపరేటర్

### (మొదటి పేజీ తరువాయి..)

మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతు ఇటీవల ప్రభుత్వం భూ భారతి కార్యక్రమంలో భాగంగా పట్టా కోసం దరఖాస్తు చేయగా పాస్‌బుక్ కోసం రెవెన్యూ అధికారులను సంప్రదించగా రూ. 12 వేలు డిమాండ్ చేయగా అంత ఇవ్వలేనని చెప్పి రూ. 10 వేలకు ఒప్పుకోగా బుధవారం సాయంత్రం రూ. 10 వేలకు రూ. 200 తగ్గించి ఇస్తుండగా తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, గిర్దావర్ భాస్కర్, ధరణి ఆపరేటర్ రాథోడ్‌ను పట్టుకుని రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం డిమాండ్‌చేస్తే తమను సంప్రదించాలని కోరారు. అయితే రైతు ప్రభుత్వ కార్యాలయాల్లో డబ్బులు డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ 1064కు ఫిర్యాదు చేయాలని కోరారు.

## వివాహిత అనుమానస్పద మృతి

### (మొదటి పేజీ తరువాయి..)

కలిగి ఉన్నారు. భర్త శ్రీనివాసరావు ఐటీసీలో కాంట్రాక్ట్ కార్మికుడిగాగా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో అనారోగ్యంగా ఉందని చెప్పడంతో రెడ్డిపాలెంలోని ఆర్ఎంపీకి చూపించగా సీరియస్ గా ఉంది భద్రాచలం తరలించాలని తెలియజేయగా భద్రాచలం వైద్యశాలకు తీసుకెళుతున్నట్టు భార్య తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వారు ఉదయం వచ్చి భద్రాచలం లో ఓ ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి పరీక్షి ంచగా కూతురు చనిపోయిందని నిర్ధారించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ గ్రామానికి చెందిన తండ్రి కత్తి తిరుపతయ్య తన కూతురి భర్త శ్రీనివాసరావు చంపాడని బుధవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుని ఫిర్యాదు మేరకు కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు. మృతదేహాన్ని భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించామని తెలిపారు.

# ముమ్మాటికి విద్రోహ దినమే



*తల్లాడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

1948 సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచనా, విముక్తి కాదని ముమ్మాటికి విద్రోహ దినమే అని టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తల్లాడ పట్టణంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన సభలో ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం నెత్తురు చిందిన చరిత్ర మహత్తర తెలంగాణ సాయుధ పోరాటానిది అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్‌లాల్‌మియా మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం ఫాసిస్టు పాలనకు తెరలేపిందని, బిజేపి, ఆర్‌ఆర్‌ఎస్ ఈ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన మత యుద్ధంగా తప్పుగా చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటి నాయకులు నరేష్, రామకృష్ణ, రామారావు, కృష్ణ, రాఘవరావు, వెంకటేశ్వర్లు, వీరయ్య, శ్రీను, నాగయ్య, శ్రీకాంత్, ప్రసాద్, నారాయణ, వెంకటి, యాకూబ్, బడేమయా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



*తల్లాడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజేపి తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు జెండాను ఆవిష్కరించారు. తొలుత దేశ ప్రధాని నరేంద్ర మోడి జన్మదిన సందర్భంగా కేక్ కట్‌చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, ఫలాలు, రొట్టెలు ప్రభుత్వ వైద్యులు మౌనిక, ప్రత్యూష, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల రమేష్, చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, గొల్లమందల నరేష్,కటికి నరసింహారావు, తొండపు మధు పాల్గొన్నారు.

# ఆరు సంవత్సరాల క్రితం ఏసిబికు చిక్కిన కలకొడిమ వీఆర్వో

*తల్లాడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

2019 సంవత్సరంలో మండల పరిధిలోని కలకొడిమ వీఆర్వో ఓ రైతు నుండి డబ్బులు డిమాండ్ చేసిన సంఘటనలో కేసు నమోదైన సంఘటన అప్పట్లో సంచలనం కలిగించగా, బుధవారం జరిగిన సంఘటనలో ముగ్గురు అరెస్ట్ కావడం చర్చనీయాంశంగా మారింది. పాస్‌పుస్తకానికి రూ. 10 వేలు డిమాండ్ చేసిన సంఘటనలో ముగ్గురు సిబ్బందిపై ఏసిబి అధికారులు వల పన్ని పట్టుకోవడంతో అధికారులు ఒక్కసారే ఉల్లిక్కి పడ్డారు. గత మూడు రోజుల నుంచి ఏసిబి అధికారులు రెక్కి నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఏసిబి సిబ్బంది మూడు రోజుల నుంచి తహశీల్దార్ కార్యాలయం సమీపంలోనే మాటు వేసినట్లు తెలిసింది. పది వేల కోసం ముగ్గురు అధికారులు పట్టుబడటంతో రెవెన్యూ వర్గాల్లో అలజడి మొదలైంది. ఏది ఏమైనా భూభారతి పుణ్యమా అంటూ ముగ్గురు అధికారులు ఏసిబి వలకు చిక్కడంతో రెవెన్యూ సిబ్బంది నిశ్చేష్టులయ్యారు.

# అక్రమ ఇసుక నిల్వ సీజ్

*బూర్గంపహాడ్, సెప్టెంబర్ , ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సోంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమంగా నిల్వచేసిన ఇసుక నిల్వలను తాసిల్దార్ ప్రసాద్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్ వీర్రాజు తన సిబ్బందితో కలిసి పంచనామ నిర్వహించి అనంతరం ఇసుకను గ్రామపంచాయతీ అధికారులకు అప్పగించారు.

# వృద్ధుడి తలపై కర్రతో బలంగా మోదిన యువకుడు

*అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 17(ప్రభాతవార్త):*



గ్రామీణ ప్రాంతంలో యువకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందని. చెడు వ్యసనాలకు బానిసలైతూ... మందుపార్టీల పేరుతో విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్నారనే. నిందారోపణలు చాప కింద నీరులా గ్రామంలో గ్రామస్తుల నోటా పాకిపోతుంది. ప్రజాస్వామ్యంలో దౌర్జన్యాలకు పాల్పడుతూ రోజురోజుకు పెట్రేగిపోతున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. మత్తునిషా జోరులో పెద్దలపై గౌరవ సంస్కారాలు మరిచి. వాదనలతో ఘర్షణలకు పూనుకొని. దాడులకు పాల్పడుతూ... నేర సంఘటనలకు కారకులౌతున్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఒక వృద్ధుడి తలపై కర్రతో మోది గాయపరిచిన సంఘటన అన్నపురెడ్డిపల్లి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గాయపడిన బాధితుడి కుటుంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెంట్లం గ్రామంలోని కెసిఆర్ కాలనీ(డబల్ బెడ్ రూమ్)వద్ద నివాసం ఉంటున్న ధరావత్ తులసీరామ్, పుల్లమ్మ దంపతుల కిరాణా షాప్ కు గత శుక్రవారం రాత్రి. స్థానికులైన ముగ్గురు యువకులు వచ్చి. మద్యం సీసా కొనుగోలు చేశారని. యువకులు మద్యం సేవిస్తున్న క్రమంలో మిక్చర్ ప్యాకెట్ అడిగారని. షాపు యజమానులు డబ్బులు అడిగినందుకు కులం పేరుతో అసభ్య పదజాలలతో దుర్భిషలాడుతూ...వయసు రిత్యా వృద్ధులు, పెద్దలనే గౌరవ సంస్కారం లేకుండా మాయర మహేష్ అను వ్యక్తి. ఘర్షణకు దిగి. తులసీ రామ్ అను వృద్ధుడి తలపై కర్రతో మోదీ గాయపరచాడని. ఇంతటి ఘోరానికి తెగబడిన యువకుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. స్థానిక పోలీసు స్టేషన్లో భాదిత కుటుంబీకులు ఫిర్యాదు చేశామన్నారు.

# చేపల చెరువులో మునిగి వ్యక్తి మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం వర్క్ షాపు గ్రామ సమీపంలో ఉన్న చాపల చెరువులో చెరువుకు కాపలాగా ఉంటున్న ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు ఆ చెరువులో మునిగి మృతి చెందాడు. వివరాలలోకి వెళితే .. దుమ్ముగూడెం మండలం గోవిందపురం గ్రామానికి చెందిన పోడియం మూర్తి (66) అనే వ్యక్తి వర్క్ షాప్ వద్ద చేపల చెరువుకు సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో మృతుడు మూర్తి ఈనెల 16వ తేదీ నుండి కనిపించకపోవడంతో చేపల చెరువు యజమాని అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. బుధవారం చేపల చెరువు సమీపంలో వెతక సాగగా మృతుడి టవల్‌ను యజమాని కనుగొన్నాడు. తరువాత చెరువులో అతని మృతదేహాన్ని గుర్తించాడు. విషయాన్ని బంధువులకు పోలీసులకు సమాచారం అందించగా దుమ్ముగూడెం ఎస్ఐ గణేష్ సంఘటన స్థలం వద్దకు వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# షటిల్ బ్యాట్మెంటన్ లో ఉపాధ్యాయుడు ప్రతిభ సన్మానించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పట్వారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న బుర్రి దిలీప్ కుమార్ గతవారం రాష్ట్ర ప్రభుత్వ హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ గేమ్స్ 2025లో షటిల్ బ్యాట్మెంటన్ సింగిల్ విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరఫున ఆడి రాష్ట్రస్థాయిలో విజయం సాధించి నేషనల్ లో ఆడుటకు తెలంగాణ రాష్ట్రం నుండి అర్హత సాధించారు. ఇంతటి ఘన విజయం సాధించిన ఉపాధ్యాయుడిని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా సత్కరించారు. దమ్మపేట మండలానికి భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాకు పేరు తీసుకువచ్చిన వినోద్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయుడిని ఆదర్శంగా తీసుకొని చదువులోనూ, ఆటల్లోనూ రాణించాలని సూచించారు. ఇంతటి ఘనవిజయం సాధించిన ఉపాధ్యాయుడికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ఎంఈఓ కె .లక్ష్మి ,మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మెచ్చు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



*భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :*

ఉరి వేసుకుని ఒక మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే.. పట్టణంలోని రిక్షా కాలనీకు చెందిన గుడివాడ లక్ష్మీ తాయారు (42) అనే మహిళ కాలేయ సమస్యతో, షుగర్ వ్యాధితో బాధపడుతుంది. తన ఇద్దరు కుమారులకు ఇండ్లు కూడా కట్టించలేకపోయానని మనస్థాపంతో, అధిక వైద్య ఖర్చులతో పిల్లలకు భారమవుతున్నాననే బాధతో ఆత్మహత్యకు పాల్పడినట్లు సూసైడ్ నోట్లో పేర్కొంది. నా చావుకి ఎవరు కారణం కాదని, నా అనారోగ్యమే కారణమని లిఖించింది. ఈ మేరకు పట్టణ ఎస్సై రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని లక్ష్మీ తయారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలు కుమారుడు గౌతమ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాచినేనిపేట తండా, నర్సాపురంలో చోరీ

*జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17:*



మండల పరిధిలోని మాచినేనిపేట తండా, పడమట నర్సాపురం గ్రామాల్లో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడ్డారు. బేతాళపాడు పంచాయతీ పరిధిలోని పంతులు తండా గ్రామానికి చెందిన గుగులోతు బాలాజీ పడమట నర్సాపురం గ్రామంలో డ్రిప్ పైపుల షాపును కొంతకాలంగా నిర్వహిస్తున్నాడు. దుకాణాన్ని మూసివేసి ఇంటికి వెళ్లిన క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు షాపు తాళాలను పగలగొట్టి లోపలకు చొరబడ్డారు. బుధవారం ఉదయం షాపు వద్దకు వెళ్లగా తాళాలు పగలగొట్టి కనిపించాయి. లోపల సామాగ్రి చిందరవందరగా పడేసి ఉండడంతో పాటు, కౌంటర్లోని 35వేల నగదు, సామాగ్రి చోరీకి గురైనట్లు వ్యాపారి గుర్తించాడు. మాచినేనిపేటతండా గ్రామంలో బీరెల్లి సుధాకర్ ఇంట్లో కూడా గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. సుధాకర్, అతని భార్య కలసి మంగళవారం ఉదయం బంధువుల ఇంటికి శుభకార్యానికి హాజరయ్యేందుకు వెళ్లారు. ఉదయం వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలగొట్టి కనిపించాయి. బీరువాలోని వస్తువులు చిందరవందరగా పడేసి ఉన్నాయి. దీంతో ఇంట్లో లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు వారు గుర్తించారు. బాధితులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, ఎస్ఐ రవి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. అయితే ఫిర్యాది సుధాకర్ తన ఇంట్లో సుమారు మూడున్నర తులాల బంగారపు వస్తువులు, 12 వేల రూపాయల విలువ చేసే వెండి వస్తువులు చోరీకి గురయ్యాయని, వాటి విలువ సుమారు ఒక లక్ష 50 వేల రూపాయల వరకు ఉంటుందని ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై రవి కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.

## అశ్వాపురం లో పెద్దకర్మ వద్ద గొడవ

*అశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 17*

అశ్వాపురం కాలువ బజార్లో బొల్లం కుమార్ తన తల్లి పెద్దకర్మను బుధవారం జరుపుకోగా అక్కడ మద్యం సేవించి గొడవపడి బొల్లం కుమార్ ను అతని తండ్రిని మరియు బంధువులను గాయపరిచి ఇంటిలో సామాన్లు పగలగొట్టిన సంబంధించిన అంశాలపై జగ్గారం గ్రామానికి చెందిన నూకల సంపత్ కుమార్ పిండి శ్రావణ్, బాలిన రాజేష్, నూకల నాగరాజు, నెట్టెం రామకృష్ణ లపై బొల్లు కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు అశ్వాపురం సి ఐ గూడా అశోక్ రెడ్డి కేసు నమోదు చేశారు అలాగే నూకల నాగరాజు ఫిర్యాదు మేరకు కొత్తగూడెం కు చెందిన కాటిపోయిన అరవిండ్ మరియు జంగిలి శ్రీనివాసులపై కూడా ఇదే సంఘటనలో కేసు నమోదు చేశారు.



# పర్ణశాల దేవాలయంలో వైభవంగా సీతారాముల పరిణయం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
శ్రీరామచంద్రస్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం సందర్భంగా దుమ్ముగూడెం మండలం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో కళ్యాణ తంతు వైభవంగా జరిగింది. ఈ తరుణంలో పవిత్ర గోదావరీ నదీ జలాలను అర్చక స్వాములు తీర్థ బిందెలో తీసుకొని వచ్చి పర్ణశాల సీతా లక్ష్మణ సమేత రామచంద్ర మహాప్రభువుల వారికి పంచామృతములతో విశేష అభిషేకం,తిరుమంజనం నిర్వహించి అనంతరం స్వామివారికి పునర్వసు నక్షత్ర కళ్యాణ మహోత్సవమును మంగలవాయిద్యముల నడుమ అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగా వైభవంగా నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, మాంగల్య ధారణ, అనంతరం కళ్యాణ తలంబ్రాలు ఘట్టములను వైభవంగా నిర్వహించారు. భక్తులు, స్వచంద సేవకులు అధిక సంఖ్యలో కార్యక్రమాన్ని వీక్షించి స్వామివారి కల్యాణ అక్షతలు శిరసన ధరింప చేసుకొని అనంతరం దేవస్థానం ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారికి అమ్మవారికి కట్నం కానుకలు సమర్పించి తరించారు. భక్తులు సమర్పించిన కళ్యాణ కట్నముల ద్వారా రూ.4025లు దేవస్థానంనకు సమకూరాయి. ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్ వారి పర్యవేక్షణలో లో ఆలయ ముఖ్య అర్చకులు భార్గవాచార్యులు, అమరవాది కృష్ణమాచార్యులు శ్రీకాంత్, వెంకటాచార్యులు, నరసింహాచార్యులు మల్లూరి రవికుమార్ శర్మ, వేదపండితులు నిర్వహించారు.

# అమరవీరుల పోరాటం స్ఫూర్తి దాయకం

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అడ్డగర్ల తాతాజీ



**చర్ల, సెప్టంబర్ 17, ( ప్రభాతవార్త ) :**
భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరా టం సాయుధ పోరాట చేసిన వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సల ముగింపు సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం జరిగిన సమావేశంలో ఆయన మట్లాడారు. ముందుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు ఘన నివాళి అర్పించి వారిని స్మరిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లినప్పుడే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు . సెప్టెంబర్ 17 నతెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం తాతాజీ మాట్లాడుతూ 1948లో భూస్వాములు జమీందారులు జాగిర్దారుల ఆగడాలు అరికట్టేందుకు నిజాం నవాబు నిరంకుశ పరిపాలనను అంతమొందించేదానికి పేదలందరికీ సాగు భూములు పంచేందుకు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అయ్యా నీ బాంచన్ కాళ్లు ముక్తా దొర అని చేతులెత్తి దండం పెట్టిన పేద ప్రజలే సాయుధులై పలుగు పారా గొడ్డలి బరిసా విల్లంబు బందూకులు చేతపట్టి రజాకారులను సైతం తరిమికొట్టిన చరిత్ర మనది అన్నారు 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టిన ఘనత (సిపిఐ) పార్టీది అని అన్నారు. ఈ పోరాటం లో 4500 మంది యువకిశోరాలు అమరులయ్యారని వారికి మరోసారి జోహార్లు అర్పించారు, తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నూప పోతయ్య, మండల కార్యవర్గ సభ్యులు కోడి రెక్కల రాజారావు. ఉయిక గాంధీ కట్టం ముత్తయ్య, పాగా ఆదినారాయణ, నరసింహారావు, రమణ, వీరన్న, జోగయ్య, గణేష్, సత్యనారాయణ, నాగేశ్వరరావు, రాము, శంకర్, వెంకటేశ్వరరావు, రామయ్య, రాజు, తేజ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## - సిపిఎం పార్టీ డిమాండ్




**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండలంలో గిరిజన ఆశ్రమ వసతి గృహాలు పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు పది నెలలు నుండి వేతనాలు రావటం లేదని కార్మికులు మండల కేంద్రంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ సమ్మె చేస్తున్న కార్మికుల్ని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు. తక్షణమే పది నెలల బకాయి జీతాలు ప్రభుత్వం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారిని పర్మినెంట్ చేసి ప్రతి నెల ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు పడినట్లే వీరికి పడే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయలని వృధా చేస్తు అనవసరమైన ఖర్చులకి భారీ ఎత్తున ఖర్చు చేస్తున్న ప్రభుత్వం పనిచేస్తున్న కార్మికులకి వేతనాలు మాత్రం ప్రభుత్వాలకు పెంచే ఆలోచన రావట్లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రాయల వెంకటేశ్వర్లు ,శాఖ కార్యదర్శి కత్రి ప్రతాప్ ,సమ్మె కార్మికులు పాల్గొన్నారు.

# భద్రాచలం పోలీసుస్టేషన్‌లో విమోచన దినోత్సవ వేడుకలు



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణ పోలీసు స్టేషన్‌లో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సీఐ ఎం.నాగరాజు సిబ్బంది వద్ద నుంచి గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ ... లా అండ్ ఆర్డర్ విషయంలో ఎటువంటి రాజీ పడకుండా విధుల పట్ల మొక్కవోని దీక్షతో అధికారులు, సిబ్బంది పనిచేయాలని అన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రామకృష్ణ, సతీష్, శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

# ఆర్టీఏ కార్యాలయంలో విమోచన దినోత్సవం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సంఘం వెంకటపుల్లయ్య జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... విమోచన దినోత్సవ విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. దుమ్ముగూడెం తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వివేక్ రామ్‌లు జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే మండలంలోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.




# భక్తరామదాసు ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రగిరి చుట్టూ గిరిప్రదక్షణ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



బుధవారం శ్రీరామచంద్రస్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసును పురస్కరించుకుని భక్తరామదాసు ట్రస్ట్ నిర్వాహకులు కంచర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భద్రగిరి చుట్టూ గిరిప్రదక్షణ గావించారు. అనంతరం గిరిప్రదక్షణ గావించిన భక్తులు ప్రత్యేక దర్శనం, తీర్థప్రసాదములు, అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ... సహకరించిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు, ఏఈవో శ్రావణ్‌కుమార్,ఆలయ ఇంచార్జ్ లింగాల సాయిబాబా, సీసీ శ్రీనివాసరెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# టీఎల్‌ఎం మేళాలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**
గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టిఎల్ఎం మేళ, విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించిన వివిధ రకాల కల్చరల్ పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి నగదు నగదు రూపంలో మరియు ప్రశంసా పత్రం, మెమొంటోలతో సత్కరించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.మంగళవారం రాత్రి ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఒక నిమిషం వ్యాఖ్యానం, ఏకపాత్రాభినయం, కవితలు/పద్యాలు/ఉపన్యాసాలు మరియు నాటక పోటీలలో దాదాపు 120 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని, అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థినీ విద్యార్థులకు మరియు జిల్లాస్థాయి టిఎల్ఎం మేళాలో ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయులకు అవార్డులుఅందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. క్రీడలలో కానీ ఇటువంటి పోటీలలో గెలుపు, ఓటములు అనేటివి సహజమని ఓటమి చెందినంత మాత్రాన నిరుత్సాహపడకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల వివిధ కళారూపాల ప్రదర్శనలు మరియు నాటికలు చాలా బాగున్నాయని అన్నారు. టిఎల్ఎం మేళలో డివిజన్ స్థాయిలో ఎంపికై జిల్లా స్థాయిలో విద్యకు సంబంధించి ప్రదర్శించిన వివిధ కళాఖండాలు ఆకట్టుకున్నాయని, ఉపాధ్యాయులు రూపొందించిన ఇటువంటి కళాఖండాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని అన్నారు. డివిజన్ స్థాయిలో మరియు జిల్లాస్థాయిలో బోధనకు సంబంధించిన వివిధ చిత్రాలను తయారుచేసిన ఎంపిక కాని ఉపాధ్యాయులు ఆ చిత్రాలతోనే విద్యార్థినీ విద్యార్థులకు సులభ పద్ధతిలో అర్థమయ్యేలా ఆచరణలో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ ఓ భాస్కరన్, ఏసీఎంఓ రాములు, రమేష్, ఏటిడివోలు అశోక్ కుమార్, రాధమ్మ, జిసిడిఓ అలివేలు మంగతాయారు, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఏరియాలో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవము

రుద్రంపూర్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవమును ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ ఆదేశాల మేరకు బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ నిర్వహణలో భాగముగా కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు జి.ఎం. ఆఫీసు లో జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ.. భారత దేశానికి 1947 ఆగస్ట్ 15 న స్వాతంత్ర్యము వస్తే , తెలంగాణ కు మాత్రం 1948 సెప్టెంబర్ 17 న సంపూర్ణ భారతదేశం అవతరించినది. తెలంగాణ రాష్ట్ర ప్రగతి పథంలో నడవ దానికి ముఖ్యమంత్రి కారణం. సింగరేణి తెలంగాణలో భాగముగా పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి సీఎండీ ఎన్. బలరాం కృషి ఎంతో ఉన్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పిలుపు ఇచ్చినా కూడా సింగరేణి ఆచరించి చేయడంలో సింగరేణి ముందు వరుసలో ఉంటుందని తెలియ చేసినారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జునరావు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఏరియా అధికారుల సంఘం ప్రతినిధి కే. శేషశ్రీ, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం.(ఐ.ఈ) ఎన్. యోహాన్, ఎస్.ఓ.ఎం ఎన్విరాన్మెంట్ టి సత్యనారాయణ, ఇంచార్జ్ క్వాలిటి మదన్ మోహన్, డివైపిఎం జి. హరీష్, ఎస్టేట్స్ అధికారి బి.తౌరియా, కొత్తగూడెం ఏరియా వివిధ విభాగాల అధిపతులు, అధికారులు హాజరయ్యారు.

## లెక్కలు తారుమారు చేస్తూ అంకెల గారడీ చేస్తే ఊరుకోం

### - టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ

రుద్రంపూర్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:



గత సంవత్సరం లాగానే లెక్కలు తారుమారు చేస్తూ అంకల గారడితో లాభాలను తక్కువ చూపెట్టే ప్రయత్నం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కొత్తగూడెం ఏరియా రామవరం టీబీజీకేఎస్ ఆఫీసులో జరిగిన కార్యకర్తల సమావేశంలో తెలంగాణ సంఘం ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ మాట్లాడుతూ... గత సంవత్సరం లాగానే లెక్కలు తారుమారు చేస్తూ అంకల గారడితో లాభాలను 4701కోట్లలో 33 శాతం ఇస్తామని ప్రకటన చేస్తూ 2289 కోట్లను పక్కనపెట్టి 2412కోట్లను మాత్రమే పచ్చడం జరిగింది. 2412 కోట్లలో 33 పంచాగా 67 మరల సింగరేణి సంస్థ డెవలప్‌మెంట్ కొరకే పక్కన పెట్టారు. ఈ లెక్కన చుస్తే 16.9 మాత్రమే పంచారు. గత 12సంవత్సరాలనుండి టీబీజీకేఎస్ రికెజినైజ్ యూనియన్ ఉన్నప్పుడు 16 నుండి 32 వరకు నికర లాభం లో పంచడం జరిగింది. కానీ ఇప్పుడు తక్కు వచూపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. యాజమాన్యం. ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లుగా యాజమాన్యం నడుచుకోవడం జరుగుతుందన్నారు. అందుకనే గత సంవత్సరం యొక్క ఆడిట్ షీట్ను ఇప్పటివరకు విడుదల చేయలేదని తెలంగా ణబొగ్గ గని కార్మిక సంఘం(టిబిజికెఎస్ ) నాయకులు ఆరోపించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు కావస్తున్న సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్త వలాభాలను తెలియపరచకపోవడం దుర్మార్గమని, గతంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మీటింగ్ జరిగినప్పటికీ వాస్త వలాభాలను తెలియపరచక పోవడం పలు అనుమానాలతో పాటు భారీ ఎత్తున కుట్ర జరుగుతుందని భావించవచ్చన్నారు వాస్తవానికి ప్రభుత్వ రంగ సంస్థలు పబ్లిక్ సెక్టార్ల క్రిందకు వచ్చే పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఆర్థిక సంవత్సరంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆ పరిశ్రమ ఉత్పత్తి, ఉత్పాదకత, లాభనష్టాలను తెలియపరచాల్సి ఉంటుందని, కానీ సింగరేణిలో విచిత్రం ఏమిటంటే ఆరు నెలలు గడిచిన వాస్తవాలను ప్రకటించకపోవడం వింత ప్రక్రియగా మిగిలిపోయిందన్నారు. యాజమాన్యం వెంటనే ఈ వాస్తవ లాభాలు 6400 కోట్ల రూపాయలను ప్రకటించి నికర లాభా లనుంచి ఎటువంటి కటింగ్ లేకుండా 35 శాతం లాభాల వాటను వెంటనే ప్రకటించి సత్వరమే ఉద్యోగులకు అందజేయాలని అలాగే దసరా సెలవు అక్టోబర్ రెండో తారీకు నుంచి మూడో తారీకు కు మార్చాలని ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్రం యొక్క ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ డిమాండ్ చేశారు. లేనియెడల త్వరలోనే ఈనెల 22న హైదరాబాద్ నగరంలోని సింగరేణి భవన్ ను ముట్టడిస్తామని అప్పటికి ప్రకటన చేయకపోతే గౌరవ న్యాయ స్థానాలను ఆశ్రయించైనా సరే కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు, ఈ కార్యక్రమంలో కొత్తగూడెంఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, నాయకులు వసి కర్ల కిరణ్, మురళి, బోరింగ్ శంకర్, ఈశ్వర్,అరుణ్ అశోక్, కుమార్, వెంకటేష్, సూరజ్, సూర్యనారాయణ, శ్రీనివాస్, అనుదీప్, రాజేష్, శ్రీకాంత్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## త్రీ ఇంక్లైన్ పంచాయతీలో ఉచిత మెడికల్ క్యాంపు

రుద్రంపూర్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:



సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా 3 ఇంక్లైన్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. చెక్కెర వ్యాధి, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సును కల్పించి, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ రెహానా బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరయిన 33 మందికి వైద్య పరీక్షలు చేసి తగిన సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి. ఖలీల్ అహ్మద్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఏఐటీయూసి యూనియన్ ఎం.రవి, పిట్ సెక్రటరీ ఐఎన్టియూసి యూనియన్ గోపు కుమార్, గ్రామస్తులు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్‌లో ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ను ఏర్పాటు చేయాలి

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాలలో ఎగ్జిబిషన్ సంబంధించిన ఎమర్జెన్సీ ఎగ్జిట్( ఫైర్) ఏర్పాటు చేయాలి, జాయింట్వెల్ మరియు కొలంబస్ ఎటువంటి ప్రమాదవశాత్తు గాయపడిన లేదా ప్రాణనష్టలాటివి సంభవిస్తే దానికి సంబంధించి ఇన్సూరెన్స్ క్లైమ్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లుఅన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎంట్రీ టికెట్ 50 రూపాయలు మించరాదని, జూదముకు సంబంధించిన ఆటలను నిర్వహించకూడదు, కాలేజీ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు కోరేం చంద్రశేఖర్, తాడూరి రజాక్, మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్, మాజీ వార్డు సభ్యులు బానోత్ శ్రీకాంత్ నాయక్, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శ్రీను,మరియు సురేష్, శీను, నరేందర్, కోటా రాంబాబు పాల్గొనడం జరిగింది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

రుద్రంపూర్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:



చుంచుపల్లి మండలం ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా రుద్రంపూర్‌లో బీజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి రతన్‌లాల్ పాసి అధ్యక్షతన ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు బదే రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పొనగంటి రాజు, బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యులు, జిల్లా స్వప్న, చుంచుపల్లి మహిళ మండల అధ్యక్షురాలు, కోల హరీష్, చుంచుపల్లి మండల యువ మోర్చా అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్ తోపాటు పలువురు బిజెపి కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో - స్వచ్ఛతా హి సేవా కార్యకామం

### - జీఎం కార్యాలయంలో ప్రతిజ్ఞ చేసిన అధికారులు

రుద్రంపూర్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:



ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమమును బుధవారం కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యలయములో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం మన సంస్థ సిఎండి ఎన్ బలరాంఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమానికి పిలుపు నిచ్చారని అన్నారు. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, డిస్పెంసరీలలో, డిపార్ట్మెంట్లలో, ఆఫీసులలో ఈ కార్యక్రమం నిర్వహించుకొనున్నామని అన్నారు. అదే విధముగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగంతో పర్యావరణానికి పెనుముప్పు ఏర్పడుతుంది అని ప్లాస్టిక్ వాడకము వలన భూమి, నీరు కలుషితం అవుతుంది అని అన్నారు. ప్లాస్టిక్ బదులుగా క్లాత్ మరియు జూట్ బ్యాగులు వాడవలెనని తెలిపారు. అందరూ స్వచ్ఛతా హి సేవా ప్రతిజ్ఞ నిర్వహించి జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో గల చెత్తను శుభ్రపరిచి పరిసరాలని పరిశుభ్రపరిచే కార్యక్రమంలో భాగస్వాములమోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అధికారుల సంఘం ప్రతినిధి కే. శేషశ్రీ, ఇంచార్జి ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ టి. సత్యనారాయణ, క్వాలిటి ఇంచార్జి మదన్ మోహన్, డివైపిఎం జి. హరీష్, ఇతర విభాగాల అధిపతులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






## తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకున్న బిజెపి నాయకులు

### - నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన నాయకులు, కార్యకర్తలు

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 17(ప్రభాతవార్త):**

తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకొని. జాతీయ జెండాను భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆవిష్కరించారు. బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు జబ్బూరు రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని పెంట్లం,రాజాపురం,జానకిపురం,పలు గ్రామాల్లో నాయకులు తెలంగాణ విమోచన దినోత్సవం బుధవారం నిర్వహించారు. తెలంగాణ ప్రజల సాయుధ పోరాటంతో హైద్రాబాద్ సంస్థానం. భారతదేశంలో విలీనం కాబడిందని. రాచరికపు పాలన నుండి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగు పెట్టిన సందర్భంగా ప్రత్యేకమైన రోజుగా గుర్తించి. తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకుంటామని. జబ్బూరు రమేష్ అన్నారు. బిజెపి నేత. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా



కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని జిల్లా నాయకులు నిర్వహించారని. పలువురు కార్యకర్తలు,నాయకులు సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల మాజీ అధ్యక్షుడు బాల వెంకటరెడ్డి, బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల ఉపాధ్యక్షుడు ఒగ్గు నాగేశ్వరరావు. బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల ప్రధాన కార్యదర్శులు నాగల నరసింహారావు. రాచకొండ వెంకటేశ్వరరావు. మొగిలి రామకృష్ణ నాయకులు భక్తుల వెంకటరావు. బన్నె శ్రీను. చిన్నం అప్పారావు. పుల్లూరు వెంకటేశ్వరరావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## చండ్రుగొండలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు..

**చండ్రుగొండ ప్రభాతవార్త :**

చండ్రుగొండ మండలంలోని బుధవారం ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని పలు కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ బి సంధ్యారాణి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివరామకృష్ణ,



పశువైద్యశాలలో సంతోష్, చండ్రుగొండ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ సిహెచ్ ఎల్లయ్య, జాతీయ జెండాలను ఆవిష్కరించారు...

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**ఆళ్లపల్లి 17 సెప్టెంబర్ ప్రభాతవార్త:**

ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయల్లో పాఠశాలలోను ఘనంగా నిర్వహించారు . మైలారం పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన అనేది ప్రజాస్వామ్యానికి పునాది ప్రజల అభిప్రాయాలు ఆంక్షలు సమస్యలను గుర్తించి వాటికి సరైన పరిష్కారం చూపడమే కాకుండా సమాజాన్ని సమానత్వాన్ని న్యాయంగా అభివృద్ధి దిశగా నడిపించడమే ప్రజా పాలన యొక్క ముఖ్య ఉద్దేశం అని వారన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల కోసం ప్రజల చేత ప్రజల ద్వారా నడిచే పాలనని అందులో ప్రతి పౌరుడికి ఒక పాత్ర ఉంటుందని అది అత్యంత ముఖ్యమైనదని ఒక ప్రభుత్వం మంచి విధానాలను రూపొందించిన అది ప్రజలు సహకరించకపోతే అది విజయవంతం కాదని కాబట్టి ప్రజా పాలన దినోత్సవం మనందరి బాధ్యత అని ప్రతి పౌరుడు ప్రజా పాలనలో భాగంగా భాగస్వాములు కావాలని ఏదైనా ఒక ప్రభుత్వం ఏర్పాటు



చేసుకోవాలంటే ప్రజలు లేనిది ఆ ప్రభుత్వం ఏర్పడదని దీనికి అర్థం ఇదేప్రజాపాలనని ప్రజల లేనిదే ప్రజా పాలన పరిష్కారం జరగదని వారన్నారు మనందరం చట్టాలను గౌరవించాలని మన హక్కులు కర్తవ్యాలను పాటించాలని సమాజ అభివృద్ధిలో ప్రతి పౌరుడు ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని మంచి పాలన అంటే కేవలం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదని అది మన అందరి మీద కూడా బాధ్యత ఉంటుందని వారన్నారు అందుకే మనందరం ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నృత్య పోటీల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 17 – (ప్రభాతవార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని శ్రీ సంతోషిని నాట్య నిలయం వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో భద్ర శైల డాన్స్, మ్యూజికల్ కాంపిటీషన్స్ నవంబర్ 8,9 తేదీల్లో పాల్వంచలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో నిర్వ హించనున్నారు. ఈ ఈ వెంట్ కు సంబంధించిన పోస్టర్ ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించా రు. గత మూడేళ్లుగా కేవలం కూచిపూడి, ఫోక్ నృత్య పోటీ లు మాత్రమే నిర్వహించగా కూచిపూడి, భరత నాట్యం,



ఫోక్ డాన్స్, కర్నాటక సంగీతం తదితర కాంపిటీషన్స్ నిర్వహించను న్నట్టు డాన్స్ ఇని స్టిట్యూట్ వ్యవస్థావకులు రమాదేవి రామ్ తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా తప్పక వస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోటీల కో ఆర్డినేటర్ దొడ్డ రాంబాబు పలువురు పేరెంట్స్ పాల్గొన్నా రు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

### - పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 17 – (ప్రభాతవార్త):**

విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం పాల్వంచ శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజారులు అరిగే శశాంకాచార్యులు,పెద్దోజు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అభిషేకాలు,హోమము మహాగణపతి పూజ వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వందలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కాపర్తి వెంకటాచారి,ఆలయ కమిటీ అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాల చారి,ప్రధాన కార్యదర్శి మోతుకూరి



రవీంద్ర చారి, కటుకూరి సత్యనారాయణ, పులిమడుగు మధు, చింతోజు బ్రహ్మ రావు, రమణమ్మ, అక్కెనపల్లి వెంకటేశ్వర్లు, బోశెట్టి సాంబయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, నాయకులు వై వెంకటేశ్వర్రావు, ఉండేటి శాంతి వర్ధన్,చింతా నాగరాజు,దారా చిరంజీవి,జీవి రత్నం, జగన్నాథం అజీత్, చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత రోకటి సురేష్ సేవలు చిరస్మరణీయం

### - పాపకొల్లులో ఘనంగా సంస్మరణ సభ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :**



మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ, మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు రోకటి సురేష్ ఇటీవల కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన సంస్మరణ సభను స్వగ్రామం పాపకొల్లులో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు, మున్నూరు కాపు సంఘం నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రోకటి సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ తన తండ్రి రోకటి వీరయ్య రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని మచ్చలేని నాయకుడిగా 30 ఏళ్ల పాటు నిస్వార్థ రాజకీయాన్ని రోకటి సురేష్ కొనసాగించారని కొనియాడారు. పేద ప్రజానీకానికి నిత్యం అందుబాటులో ఉంటూ, సేవ చేసేందుకు పరితపించిన వ్యక్తి రోకటి సురేష్ ఆకస్మికంగా కన్నుమూయటం బాధాకరమని అన్నారు. పాపకొల్లు ప్రాంతంలో పేదల సంక్షేమంతో పాటు ఆ ప్రాంత అభివృద్ధి కోసం సురేష్ ఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రజల మనిషి, ప్రజల అభిమానాన్ని చూరగొన్న రోకటి సురేష్ సేవలు చిరస్మరణీయమని ప్రతి ఒక్కరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లావిడియా రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసువులేటి వీరబాబు, సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయబాయి, బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరు మధుసూదన్ రావు, పొన్నెకంటి సతీష్, మాజీ సొసైటీ చైర్మన్లు పోలుదాసు కృష్ణమూర్తి, చీమలపాటి భిక్షం, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు, మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డు చైర్మన్ కనిశెట్టి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, రామిశెట్టి రాంబాబు, నున్న రంగారావు, మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, యాసా రామారావు, పోతగాని వెంకటరమణ, బండి లక్ష్మీనారాయణ పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో పాటు ఆ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పంచాయతీ కార్మికుని కుటుంబానికి బిజెపి ఆర్థికసాయం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17:** జూలూరుపాడు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు కంచిపోగు వెంకట్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. బాధిత పేద కుటుంబాన్ని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ బుధవారం పరామర్శించారు.



కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు అనారోగ్యం లేదా ప్రమాదంతో గాని మరణించినప్పుడు, బాధిత కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, నాయకులు నున్న రమేష్, నాయకులు సిరిపురపు గోపాలరావు, పుల్లారావు, నర్వనేని కృష్ణ, వందనపు సుబ్బు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో స్వచ్ఛత ర్యాలీ

మధిర సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మధిర మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛత ర్యాలీని నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు శానిటేషన్ సిబ్బంది విద్యార్థులు పట్టణంలో ప్రధాన వీధుల మీదుగా పర్యావరణ పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని అన్నారు. పర్యావరణ పరిశుభ్రత




ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని ప్రజలు మధిర పట్టణాన్ని స్వచ్ఛ దిశగా మార్చే చర్యల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.




# మోడీ పాలనలోనే దేశంలో సంక్షేమం అభివృద్ధి

## - ప్రధాని జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

## - ముఖ్యఅతిథిగా హాజరైన కొండపల్లి

మధిర సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం ఆర్థిక పారిశ్రామిక రంగాల అభివృద్ధి ప్రధాని మోడీ నాయకత్వంలోనే సాధ్యమైందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు యువమోర్చా రాష్ట్ర బాధ్యులు మర్సకట్ల స్వర్ణాకర్ నేతృత్వంలో పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధులు సర్దార్ జమలాపురం కేశవరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు అనంతరం ప్రధాన రహదారి పై రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత అనేక ఏళ్లుగా ప్రతిబంధకాలుగా మారిన ఆర్టికల్ 370, త్రిపుల్ తలాక్, రద్దు చేయడం కాకుండా పాతకాలపు చట్టాలను కూడా మార్పు చేశారన్నారు.



దేశంలో అన్ని వర్గాల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తూ రక్షణ సాంకేతిక పారిశ్రామిక రంగాల్లో దేశాన్ని ప్రపంచ దేశాల సరసన విశ్వ గురువుగా నిలిపిన ఘనత ప్రధాని మోడిదే అన్నారు. రక్తదాన శిబిరంలో 40 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమాల్లో జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, పార్టీ టౌన్, రూరల్ అధ్యక్షులు శివరాజ్ సుమంత్, గడ్డం శ్రీహరి చౌదరి తో పాటు నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు సోమేశ్వరరావు, రామ యోగేశ్వరరావు, చిలువేరు సాంబశివరావు, గుండా చంద్రశేఖర్ రెడ్డి, కుంచం కృష్ణారావు, పాపట్ల రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులాల టైం టేబుల్ మార్పు పోరాట విజయం...

## - రాష్ట్ర ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపిన టీఎస్ యుటిఎఫ్

బోనకల్, ప్రభాతవార్త:

మైనారిటీ గురుకుల టైం టేబుల్ సవరణకై అనేక దఫాలుగా యూటీఎఫ్ ప్రాతినిధ్యాలను, పోరాటాలను నిర్వహించిందని అంతిమంగా టైం టేబుల్ సవరణ జరిగిందని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ అన్నారు టైం టేబుల్ సవరణ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం హర్షం వ్యక్తం చేశారు, టీఎస్ యుటిఎఫ్ ఫక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కి, మైనార్టీ గురుకుల సెక్రటరీ షఫీఉల్లాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జీవో నెంబర్ 16 ద్వారా 2024, జులై 3 తేదీన గురుకుల పాఠశాలలన్నిటికి ఉమ్మడి పాఠశాల పని వేళలు ఉండాలని, ఉత్తర్వులు జారీ చేశారని, గడిచిన సంవత్సరకాలం నుంచి గురుకుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, టీఎస్ యుటిఎఫ్ నిరంతర పోరాటాలు, ప్రాతినిధ్యాల ఫలితంగా మైనారిటీ గురుకులాల్లో సమయసారిణి ని మారుస్తూ, మైనారిటీ గురుకుల సెక్రటరీ షఫీఉల్లా ఉత్తర్వులు జారీ చేశారని టిఎస్ యుటిఎఫ్ నాయకులు ఈ ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలల పనివేళలు మార్చాలనీ, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గత సంవత్సరం 2024 సెప్టెంబర్ 28 నాడు ఇందిరా పార్క్ వద్ద వేలాదిమంది గురుకుల ఉపాధ్యాయులతో నిర్వహించిన మహాధర్నా



మొదలుకొని, ఆ తదుపరి చైల్డ్ సైకాలజిస్టులతో, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో, విద్యార్థి సంఘ నాయకులతో, రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించి, అప్పటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ని కలిసి సమస్య తీవ్రతను తెలియజేశామని, తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీలో, ఆర్థికేతర అంశాల ప్రధాన డిమాండ్లలో గురుకుల పాఠశాలల పని వేళల మార్పు అంశాన్ని చేరుస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళామని, ఇటీవల మైనారిటీ, ఎస్సీ ఎస్టీ, సంక్షేమ శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ ని కలిసి ప్రాతినిధ్యం చేశామని, ఎట్టకేలకు పాఠశాల పని వేళలు మార్పు నిర్ణయంతో గురుకుల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ..ఇతర గురుకుల సొసైటీలు కూడా వెంటనే టైం టేబుల్ మార్పు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్దా బాబు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన రంగారావు, మండల ఉపాధ్యక్షులుపి. గోపాల్ రావు, బి సౌభాగ్య లక్ష్మి, మండల కోశాధికారి జల్లా .కోటయ్య, సీనియర్ నాయకులు నాగ మహేష్, మండల కార్యదర్శులు పి. నరసింహారావు, సిహెచ్ కోటేశ్వరరావు, ఎన్ వెంకటేశ్వర్లు, కే సురేష్ నరేంద్ర సింహ, ఆల్వాల నాగేందర్, ఉయ్యాల రామారావు, హరికృష్ణ , గంగాభవాని, తదితరులు ఉన్నారు

# ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు

బోనకల్, ప్రభాతవార్త :

ప్రపంచ సృష్టికర్త విశ్వ కర్మ భగవాన్ జయంతి వేడుకలు బుధవారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 329/ 2021 ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమాన్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు రావుట్ల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ విసిగ్నాచారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవాన్ కి విశ్వబ్రాహ్మణ మండల పురోహితులు మోదేపల్లి రామకోట చారి వజ్రాల రాధ కృష్ణమాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి దేవరకొండ రమాదేవి జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం 200 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహిస్తారని, సృష్టికి మూలమైన విశ్వకర్మ భగవానుని ఐదు వృత్తి ల వారు తమ కుల దైవంగా కొలుస్తారని, అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాటికొండ రవి చారి, జిల్లా నాయకులు పోడకండ్ల తుకారం చారి, జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, కార్యదర్శి



పంతంగి శ్రీనివాసరావు చారి, మండల గౌరవ అధ్యక్షుడు చిట్యాల రాజయ్య చారి, మండల నాయకులు రావుట్ల లక్ష్మీనారాయణ చారి, బంగారు అప్పలా చారి, చిట్టి నోజు సతీష్ చారి, చిట్టోజు కృష్ణమాచారి, తాటికొండ పుల్లయ్య చారి, తాటికొండ కోటేశ్వరరావు చారి, నంచర్ల నరసింహారావు చారి, మోదేపల్లి విశ్వబ్రాహ్మచారి, వీరబ్రాహ్మణ చారి, ఉల్లి లక్ష్మీనారాయణ చారి, రామడుగు సైదాచారి వెగ్గల వెంకటేశ్వర చారి, సూరోజు పుల్లాచారి, మహిళా మండల అధ్యక్షురాలు చిట్టి నోజు కళ్యాణి, ప్రధాన కార్యదర్శి, పంతంగి రమాదేవి, మండల నాయకురాలు చిట్టోజు దుర్గ, అన్ని గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్తు అందించడమే లక్ష్యం

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:




విద్యుత్ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ పనిచేస్తుందని వినియోగదారుల ఫోరం చైర్మన్ చైర్మన్ ఎన్ వి వేణుగోపాల చారి తెలిపారు. ఖమ్మం ఖమ్మం సర్కిల్ మధిర సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్రుపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల చారి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారుల సమస్యలపై నిర్వహించిన పరిష్కార వేదికలో వివిధ గ్రామాలకు చెందిన వినియోగదారులు తమ సమస్యలపై అర్జీలు అందించారు. తమ సమస్యలపై వినియోగదారులు12 అర్జీలు అందించారు. వినియోగదారులు అధిక విద్యుత్ బిల్లులపై ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సిబ్బందికి బిల్లులు చెల్లించేందుకు డైరెక్ట్‌గా డబ్బులు ఎవరు ఇవ్వవద్దని ఆన్లైన్ ద్వారా బిల్లులు చెల్లించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ టెక్నికల్ మెంబర్ కే రమేష్, ఫైనాన్స్ నెంబర్ ఎన్ దేవేందర్, ఇండిపెండెంట్ నెంబర్ ఎమ్. రామారావు, డి. సాంబశివరావు, ఏడిఏ అనురాధ, ఏఈలు అనూష, శ్రీనివాసరావు, లైన్మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## - కిసాన్ మోర్చారాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

ఎర్రుపాలెం, ప్రభాతవార్త సెప్టెంబర్ 17:

తెలంగాణ సాయుధ పోరాటం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి నిజాంకు వ్యతిరేకంగా పోరాడి హైదరాబాద్ నవాబుల మెడలు వంచి విమోచన కలిగించారని తెలంగాణ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రం ఎర్రుపాలెంలోని సర్దార్ జమలాపురం కేశవరావు మాడపాటి హనుమంతరావు ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం పోరాటంలో ఎందరో మహానుభావులు జైలు పాలయ్యారని, ఎందరో ఉరికొయ్యలు ఎక్కారని అన్నారు. కొందరు సెప్టెంబర్ 17 వ తారీకు ని విలీన దినోత్సవం అని చెప్పడం ఆనాటి దేశభక్తులను అగౌరపరచడమేనని అన్నారు. సెప్టెంబర్ 17వ తారీఖున హైదరాబాద్ నవాబుని మెడలువంచిహైదరాబాద్ సంస్థానానికి విమోచన కల్పించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ రోజుని విమోచన దినంగా అధికారికంగా జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యులు నూతక్కి నరసింహారావు, మండల బిజెపి అధ్యక్షుడు కొమ్మినేని కృష్ణారావు, రామిశెట్టి నాగేశ్వరావు, అనుమోలు సురేష్, కత్తి రవి, కాలసాని రాంబాబు, కృష్ణారెడ్డి, గరికపాటి పురుషోత్తం, పలువురు మండల నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గం స్థాయి నాయకులు పాల్గొన్నారు.



# ముకమామిడి ఏకలవ్య పాఠశాల దేశంలో ఆదర్శ పాఠశాలగా నిలవాలి

- విద్య, సౌకర్యాల సమగ్రతతో ముకమామిడి
- ఏకలవ్య పాఠశాల దేశానికి మోడల్ పాఠశాలగా ఉండాలి
- స్వస్థ్ నార్థీ మెగా వైద్య శిబిరం ప్రారంభం..
- రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

ములకలపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్" లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన మహిళలతో కోయ భాషలో మాట్లాడుతూ, ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకొని మహిళలు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు విద్య అత్యంత ముఖ్యమని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని వాటిని వినియోగించుకొని అభివృద్ధి సాధించాలన్నారు. తరువాత మంత్రి తుమ్మల ములకలపల్లి మండలం ముకమామిడి ఏకలవ్య పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఘన స్వాగతం పలికిన ఈ సందర్భంగా మంత్రి తరగతి గదులు, సంగీత గది పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్రవ్యాప్తంగా 23 ఏకలవ్య పాఠశాలలు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన విద్యాభివృద్ధి కోసం 8 పాఠశాలలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేసి ఆరోగ్య వివరాలు నమోదు చేసే విధానాన్ని అమలు చేయడం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగమని పేర్కొన్నారు. విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి రహదారులు కీలకమని, జిల్లాలో రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ముకమామిడి ప్రాజెక్టు సమయంలో పది ఎకరాలు కేటాయించడం ద్వారా ఈ పాఠశాల ఏర్పాటు సాధ్యమైందని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రీడా సామాగ్రి అందించి వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జిల్లా ఖ్యాతి పెంచే విధంగా దేశంలోనే మొట్టమొదటి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపించామని, దీని ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఏకలవ్యుడి ఏకాగ్రత, పట్టుదలను ఆదర్శంగా తీసుకుని ఈ పాఠశాల దేశానికి మోడల్గా



నిలవాలని పిలుపునిచ్చారు.

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ, "నేను సైతం చేయుట" కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు రూ.1.75 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, వాటిలో పాఠశాల భవనాలు, వసతి గృహాలు, ఆవరణ గోడలు, తాగునీటి సదుపాయాలు, రహదారుల మెరుగుదల వంటి పనులు ఉన్నాయని వివరించారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకోసం తరగతి గదులు, లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా సామాగ్రి వంటి సౌకర్యాలను విస్తృతంగా కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో మాత్రమే కాకుండా క్రీడలు, సాంకేతిక రంగాల్లోనూ రాణించాలని సూచించారు. గిరిజన విద్యార్థుల అభివృద్ధి, సాధికారత ద్వారా గ్రామాలు, జిల్లా, రాష్ట్రం మొత్తానికి మేలుకలుగుతుందని, ఆ దిశగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కలిసి ప్రతి చర్యను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, పూర్వంలో విద్యార్థులకు సదుపాయాలు లేకపోయినా ఇప్పుడు ప్రభుత్వం విద్య ప్రమాణాలను పెంచే విధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రుల త్యాగాలను దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలను సాధించాలని సూచించారు. మన జిల్లా భూగర్భ సంపదల కోసం ప్రసిద్ధి చెందిందని, జియోలాజికల్ మ్యూజియం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగి జిల్లా ఖ్యాతి పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని, క్రీడలు, సాంకేతిక రంగాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. పాఠశాలలు కేవలం చదువుకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థులు పట్టుదలతో ముందుకు వస్తే రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. అనంతరం మంత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తదుపరి దమ్మపేట మండలం గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో రూ.8.60 కోట్ల వ్యయంతో వసతి గృహాలు, తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణాలకు శంకుస్థాపన చేసి, కొత్తగా నిర్మించిన బాలుర వసతి గృహాన్ని ప్రారంభించారు. అద్వంత ఎంటర్‌ప్రైజెస్ సహకారంతో రూ.46 లక్షలతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు ఆట మైదానం, క్రీడా సామాగ్రి త్వరగా అందించాలని, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ విద్యా విధానంలో విద్యార్థులు సులభంగా నేర్చుకోవచ్చు...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, సెప్టెంబర్ 17 – ప్రభాతవార్త:



ఈరోజు జిల్లా విద్యా శిక్షణ కేంద్రం, కొత్తగూడెం జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని 8 ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, 2 భవిత సెంటర్ల ఐఈఆర్‌పీలకు సీఎస్ఆర్ పథకం కింద భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ క్యాన్ ప్రొజెక్టర్ ( డిజిటల్ బోధనా పరికరాలు)లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సీఎస్ఆర్‌లో భాగంగా భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వారు ప్రత్యేకంగా భద్రాద్రి జిల్లాలో 25 లక్షల రూపాయలు విలువ చేసే బోధనా పరికరాలను ఇచ్చినందుకు వారికి అభినందనలు



తెలియజేశారు. ఈ పరికరాలను సంబంధిత పాఠశాలల వారు విద్యార్థులకు ఉపయోగపడేలా బోధనలో సద్వినియోగ పరుచుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అంతేకాకుండా రానున్న కాలంలో మన జిల్లాలోని సుమారు 250 పాఠశాలలకు కూడా ఇదే విధంగా క్యాన్‌లను మంజూరు చేయమని భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ వారికి ప్రతిపాదించామని కలెక్టర్ తెలియజేశారు. భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ చొరవతో ఈ జిల్లాకు భవిష్యత్తులో కూడా తప్పనిసరిగా సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, నాగరాజశేఖర్ మరియు భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, బీఈఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న ఇసుక లారీలు

- రోజువారీగా పెరుగుతున్న ప్రమాదాలు
- ఒక్కోర్యాంప్‌కు 60లారీలు మాత్రమే కేటాయిస్తాం
- ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుచేస్తాం
- టీజీఎండీసీ పీవో శంకర్‌నాయక్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :



వరుస ప్రమాదాలతో మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామరహదారిపై ప్రమాదాలు ఘంటికలు మోగిస్తున్న ఇసుకలారీల మూలంగా ఏక్షణం ఏంజరుగుతుందోనన్న భయంతో 4గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మంగళవారం కమలాపురం గ్రామంలో 11కేవీ విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీకొన్న ఘటనలో 24గంటల పాటు మణుగూరు ప్రధాన రహదారి నుంచి అనంతారం ఇసుకరీచ్ వరకు లోడ్‌చేసిన లారీలు, లోడ్‌కు వెళుతున్న లారీలతో రోడ్డు మొత్తం స్తంభించిపోయింది. గ్రామీణ రవాణా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమవడంతో పట్టణ ప్రాంతంతో సంబంధం లేకుండా చినరావిగూడెం మొదలు కమలాపురం, కట్టుమల్లారం, ఉడతనేనిగర్ ప్రాంత ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధవారం స్కూలు బస్సులు, ఆర్టీసీ బస్సు ఆ మార్గం గుండా ప్రయాణించే వీలులేకపోవడంతో కేవలం ద్విచక్రవాహనాల ద్వారా వ్యయప్రయాసలతో బడిపిల్లలను తల్లిదండ్రులు బడులకు చేర్చారు. అత్యవసర వైద్యసేవలు అందించాల్సిన 108 కూడా ఆమార్గంపై ప్రయాణించే వీలులేకుండా పూర్తిగా లారీలు ఆక్రమించేశాయి. కమలాపురం గ్రామంలో జరిగిన ఘటనపై గ్రామస్తులను శాంతింపజేసి ఇసుక లారీల రవాణాను పునరుద్ధరించేందుకు టీజీఎండీసీ పీవో శంకర్‌నాయక్ మణుగూరు సీఐ పాటి నాగబాబు సుమారు 3గంటలపాటు గ్రామస్తులతో చర్చలు జరిపారు. ఎట్టిపరిస్థితుల్లోనూ తమ గ్రామం మీదుగా ఇసుకలారీలు తిరిగేందుకు అనుమతులు ఇచ్చేదిలేదని కమలాపురం గ్రామస్తులు భీష్మించారు. 10రోజుల పాటు రెండు ఇసుకరీచ్‌లకు 120లారీలు మాత్రమే కేటాయిస్తామని, దీనితోపాటుగా ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుకు పనులు చేపడతామని టీజీఎండీసీ పీవో హామీనిచ్చిన మీదట గ్రామస్తులు శాంతించారు. బడివేళల్లో రవాణా నియంత్రించాలని గ్రామస్తులు కోరినమీదట అందుకు కూడా అంగీకరించే విధంగా కాంట్రాక్టర్లను సీఐ నాగబాబు ఒప్పించారు. ఓవక్క లారీ విద్యుత్‌స్తంభాన్ని ఢీకొనడం మూలంగా కమలాపురం గ్రామస్తులు ఇసుక ర్యాంపులకు వెళ్లే లారీలను పూర్తిగా అడ్డుకోగా.. ఆ ప్రమాదంపై చర్చజరుగుతుండగా.. 220కేవీ సబ్‌స్టేషన్ సమీపంలో ఇసుకలోడింగ్ కోసం వచ్చిన మరో ఖాళీ లారీ బుధవారం అతివేగంతో రోడ్డుపై ఆగిఉన్న మరో మూడు లారీలను ఢీకొని బంటాలోకి దిగిపోయింది. పలువురు లారీ డ్రైవర్లు జరిగిన ఈ ఘటనపై ఒక్కసారిగా భీతిల్లిపోయారు. ప్రమాదానికి కారణమైన లారీని నడుపుతున్న డ్రైవర్ అతిగా మద్యం సేవించి ఉండడంతో మిగిలిన లారీల డ్రైవర్లు అతన్ని పోలీసులకు అప్పగించారు. 220కేవీ సబ్‌స్టేషన్ నుంచి చినరావిగూడెం వరకు ఏర్పాటుచేసిన ఆర్‌అండ్‌బీ రహదారి కేవలం 20అడుగుల వెడల్పుమాత్రమే ఉండడంతో సాధారణ రవాణా తప్ప లారీల రవాణాకు అనువుగా లేదు. జరిగిన రెండు ప్రమాదాలను అధికారులు సాధారణంగా పరిగణిస్తున్నప్పటికీ జరగకూడని ప్రమాదం ఏదైనా జరిగితే మూల్యం భారీగా చెల్లించుకునే పరిస్థితులు ఏర్పడతాయని పలువురు భావిస్తున్నారు. ఎంతసేపు ఇసుక రవాణా ఆగకూడదు, ప్రభుత్వానికి ఇసుక కొరత చాలా ఉందంటూ గ్రామస్తులతో వాదించిన అధికారులు రవాణా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల విషయంలో మాత్రం ఆచితూచి మాట్లాడడం గమనార్హం. అధికారులు హామీనిచ్చాన ప్రత్యామ్నాయ రహదారి కూడా ఈ సమస్యకు పరిష్కారం చూపదని స్థానికులు భావిస్తున్నారు.



# స్వచ్ఛత హి సేవ - 2025

**- లకారం ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా స్వచ్ఛత ప్రతిజ్ఞ, ఇందిరానగర్ వరకు ర్యాలీ**





**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 17:**

స్వచ్ఛత హి సేవ - 2025 కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ వద్ద స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, పౌరులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహాన్ని ప్రదర్శించారు.

### గాంధీజీ కల - శుభ్రమైన దేశం

మహాత్మాగాంధీ స్వతంత్ర భారతదేశం కోసం మాత్రమే కాకుండా, పరిశుభ్రమైన మరియు అభివృద్ధి చెందిన దేశం కోసం కూడా కలలు కన్నారు అని ని అధికారులు గుర్తు చేశారు. “ప్రతి పౌరుడు తన పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో భాగస్వామి కావాలి. ఇది సామాజిక బాధ్యత మాత్రమే కాకుండా దేశభక్తి యొక్క ఒక రూపం” అని వారు పిలుపునిచ్చారు.

### స్వచ్ఛత ర్యాలీ - ప్రజల్లో అవగాహన

తరువాత లకారం ట్యాంక్ బండ్ నుండి ఇంద్రానగర్ వరకు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించబడింది. మున్సిపల్ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, మేనేజర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, విభాగాల అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ర్యాలీని ప్రజలు ఆసక్తిగా వీక్షించి, కొందరు కూడా స్వచ్ఛత ప్రతిజ్ఞలో భాగస్వాములయ్యారు.

### పౌరులకే ముఖ్య పాత్ర

అధికారులు మాట్లాడుతూ - స్వచ్ఛత భారత స్వాతంత్ర్య సమరానికి సమాన ప్రాధాన్యం కలిగి ఉంది. గాంధీజీ కలలు కనిన భారతరాజ్యం సాధ్యమయ్యేది ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై శ్రద్ధ చూపితేనే. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, నిర్ణీత ప్రదేశాల్లో వేయడం ప్రతి పౌరుడి బాధ్యత. పర్యావరణాన్ని కాపాడడంలో అందరూ చురుకుగా పాల్గొనాలి” అని వివరించారు.

### విస్తృత అవగాహన కార్యక్రమాలు

ఇకపై పౌరుల భాగస్వామ్యం పెంచడానికి విద్యార్థులు, యువత, మహిళా సంఘాలు, కాలనీ సంఘాలతో కలసి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

### కార్పొరేషన్ కర్తవ్యం

ఖమ్మం కార్పొరేషన్ ప్రతినిత్యం ప్రజా సేవలో ముందంజలో ఉంటూ, శుభ్రమైన పర్యావరణం, మెరుగైన సేవలందించడంలో కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## పర్ణశాలలో దసరా శరన్నవరాత్రుల ఘనోత్సవం

**- భక్తుల సందడికి సిద్ధమైన పర్ణశాల దేవస్థానం**

**- కుంకుమపూజలతో - బతుకమ్మలతో దసరా వేడుకలు**

**- విజయదశమి నాడు ప్రత్యేక శమీ పూజ**



**ఖమ్మం గాంధీచౌక్ ప్రభాతవార్త, సెప్టెంబర్ 17:**

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఖమ్మం వైరా రోడ్డులో వెలసియున్న పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర దేవస్థానంలో విభిన్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వివి నరసింహారావు బుధవారం ఒక ప్రకటనలో ద్వారా తెలిపారు. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతిరోజు ఉదయం కుంకుమ పూజలు, సాయంత్రం 6 గంటల నుంచి బతుకమ్మ సంబరాలు వైభవంగా జరగనున్నాయి. అక్టోబర్ 2న (విజయదశమి, గురువారం) ప్రత్యేకంగా అభిషేకం, అలంకరణ మరియు సాయంత్రం శమీ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈవో విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు





**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిదంగా పోలీస్ హెడ్ క్వాటర్స్ లో అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరంకు విషెస్ స్పందన

**- జిల్లావ్యాప్తంగా 500 మంది రక్తదానం...**

**- రక్తదానం చేసినవారు ప్రాణదాతలుగా నిలుస్తారు..**

**- బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు**

**- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**

భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన రక్తదాన శిబిరాల్లో 500 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బుధవారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి దాదాపు 225 మంది నుంచి వైద్య సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రక్తదానం చేసిన వారంతా ప్రాణదాతలుగా నిలుస్తారని కొనియాడారు. ప్రమాదాలు, ప్రసవ సమయాల్లో రక్తం అవసరమైన వారికి దాతలు ఇచ్చిన రక్తం ప్రాణాలను కాపాడుతుందని ఆయన అన్నారు. ఈ శిబిరంలో ముందుగా నెల్లూరి కోటేశ్వరరావు రక్తదానం చేయగా, అటు తరువాత నాయకులు కార్యకర్తల నుంచి నోవా కేర్ బ్లడ్ సెంటర్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, మందడపు సుబ్బారావు , దుద్దుకూరి వెంకటేశ్వర్లు , గోంగూర వెంకటేశ్వర్లు , శీలం పాపారావు, గుత్తా వెంకటేశ్వర్లు, నకరికంటి వీరభద్రం, సుదర్శన్ మిశ్రా, జ్వాలా నరసింహారావు, పమ్మి అనిత, అల్లిక అంజయ్య, మంద సరస్వతి, యార్లగడ్డ రాఘవరావు , దుద్దుకూరి కార్తీక్ , నల్లమస శ్రీనివాస్, వీరవిల్లి రాజేష్ , రజనీ రెడ్డి, శ్రీరామనేని మనీ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, దార్ల మల్లీశ్వరి , గడిల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ గుప్తా, వంశీ వాకదాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విజయ వంతం అయిన రక్తదాన శిభిరం

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:** బుధవారం ఖమ్మం జిల్లా న్యాయిసేవాధికార సంస్థ కార్యదర్శి ఆదేశానుసారం కె. వి. చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో సంకల్ప స్వచ్ఛంద సంస్థ కార సంస్థ సహకారం తో న్యాయసేవాధికార సంస్థ హాలులలో రక్త దాన శిఖరం“ ప్రారంభింరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లో తలసీమియా పిల్లలు పెరిగిపోతున్నారని, వారికి రక్తం తయారు కాదని వారికి ప్రతి నెల 2 సార్లు రక్తం ఎక్కించాలని అందుకోసం ప్రతి ఒకరు రక్త దానం చేయాలని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ, ఖమ్మంలో 2010లో సంస్థను ప్రారంబించినారని, 250 మంది తలసేమియా వ్యాధి తో భాధ పడుతున్నారని ఈ సంస్థ ప్రతినిది ఇందిర తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ వ్యాది బారిన పడిన పిల్లలకు తమవంతు న్యాయసహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి గద్దల దిలిప్ కుమార్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షి దారులు తదితరులు పాల్గొన్నారు.




## విశ్వకర్మ దేవశిల్పి: తిలక్

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



సృష్టికర్త , దేవశిల్పి విశ్వక ర్మఅని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు. విశ్వకర్మ జయంతిన ప్రతి ఏటా పండుగను నిర్వహించుకుంటారు. ఈ ఏడు కూడ ఖమ్మం నగరం గాంధీ చౌక్ ఆలయంలో పూజలు ఘనంగా జరిగాయి. తమ నైపుణ్యాన్ని, శ్రమను గౌరవిస్తూ పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిలక్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తమ జీవనోపాధిని, కళను గౌరవించుకోవడానికి ఒక అవకాశం విశ్వకర్మ జయంతి అని తిలక్ తెలిపారు. కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, శ్రమకు, సృజనాత్మకతకు, నిబద్ధతకు ప్రతీకని, వృత్తి పనివారు వారి వృత్తిలో మరింత అభివృద్ధి సాధించాలని, సమాజానికి మరింతగా తోడ్పడాలని విశ్వకర్మను ప్రార్థిస్తామన్నారు. విశ్వకర్మల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడానికి విశ్వకర్మ జయంతి దోహదపడుతుందన్నారు. ఈ పండుగ ప్రపంచానికి నిర్మాణ, శిల్ప కళలలో భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటి చెబుతుందని తిలక్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్తంభాద్రి స్వర్ణకార సంఘ ఖమ్మం అధ్యక్షులు కడలి పరబ్రహ్మం ప్రధాన కార్యదర్శి చిత్తోజు చిదంబరాచారి కోశాధికారి ఉపరాపల్లి దుర్గాప్రసాద్ ఖమ్మం జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షులు గొన్నాబత్తు వెంకటేశ్వరరావు గారు కడియం నాగకృష్ణ బాబు వీరమల్ల మాధవాచారి కిల్లంపల్లి నాని బంగారు వినయ్ బాబు చెలపాక ప్రసాద్ మహేశ్వరం సుబ్రహ్మణ్యం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## Iవ డివిజన్ వినాయక నగర్, రైల్వే కాలనీ రోడ్డును పరిశీలించిన కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఒకటో డివిజన్ లోని వినాయక్ నగర్, రైల్వే కాలనీలోని రోడ్ల పనులను, కరెంటు పోల్స్ ను, బుధవారం పరిశీలించారు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట పోల్స్ ఏర్పాటు చేసేలాగా, వీధిలైట్లను అమర్చాలని, అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ ధరణి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వానికే ప్రజల మద్దతు

**- ఇ బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు**

**- స్థానికంలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి**

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**పినపాక ప్రభాతవార్త:**

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని, రాష్ట్రంలో ప్రజల మద్దతు ప్రజా ప్రభుత్వానికేనని నియోజవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఈ బయ్యారం లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమాన్ని ఆయన హాజరై కార్యక్రమానికి ఆయన హాజరై పార్టీలోకి చేరే కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతూ ద్విచక్ర వాహనాలతో ర్యాలీ ఆహ్వానించారు. గ్రామాల్లో గల శ్రీకృష్ణుని ఆలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామ ప్రజల కోరిక మేరకు ఆలయానికి ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, వంటగ్యాస్ కు 500 రూపాయల సబ్సిడీ, మహిళా సంఘాలకు ఆర్థిక భరోసా, 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు, అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ, సన్న వడ్లు పండించిన రైతుకు 500 రూపాయల బోనస్, ఉచిత విద్యుత్, ఎకరాకు 12 వేల రూపాయల రైతు భరోసా అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారని ఆయన తెలిపారు. గడచిన పదేళ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కంటే అప్పులే ఎక్కువ ఉన్నాయని, కోట్ల రూపాయలు అప్పులు చేసి కల్వకుంట్ల కుటుంబం ప్రజాధనాన్ని దోచుకుందన్నారు. పేదవాడికి ఇల్లు ఇవ్వలేదని కనీసం రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. దళిత ముఖ్యమంత్రి చేస్తూ దళితులకు మూడు ఎకరాలు ఇస్తానని ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. అధికారంలో ఉన్న పది సంవత్సరాలు ఏమీ చేయని టిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఎన్నికల్లో గెలిచి ఏమి చేస్తారని ఆయన ప్రశ్నించారు, ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయడమే కాకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారికి సామాజిక గౌరవం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు మంజూరు నిరంతర ప్రక్రియ అని ప్రజలెవరూ అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామం నుంచి 214 మంది ఇ బయ్యారం పంచాయతీ నుంచి 88 మందిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని ఇప్పటికీ పార్టీ కోసం పనిచేసే వారు కొత్తగా వచ్చినవారు సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇ బయ్యారం ఎలిచిరెడ్డిపల్లి గ్రామపంచాయతీల అభివృద్ధి తాను చూసుకుంటానని పార్టీ గెలుపుకు కార్యకర్తలకు కృషి చేయాలని ఆయన అన్నారు ఆయన. అనంతరం మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఈసంబావతి మామ ఈసం గోపయ్య దశదినకర్మలకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఉపాధ్యక్షుడు కొంబతిని శ్రీను, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి గంగిరెడ్డి వెంకటరెడ్డి, పేరు వెంకటేశ్వర్లు రాజేష్ మధుసూదన్ రెడ్డి, కస్తూరి లింగయ్య గుట్టయ్య పొనగంటి మల్లయ్య నవ్వాతి శీను బండారు సాంబ, యువజన నాయకులు అర్జున్, మాజీ సర్పంచ్ చందర్రావు ఏల్చిరెడ్డి పల్లి మాజీ సర్పంచ్, కాంతారావు, వీరస్వామి, వంకాయల జంపయ్య, ఎట్టి సర్వేశ్, సత్ర పల్లి శ్రీను, సత్రపల్లి పొట్టయ్య, ఈసంపల్లి జంపయ్య, ఈసంపల్లి చిన్న సమ్మయ్య, సైదులు పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన

**- రైతులకు పలు సూచనలు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17:**



కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం డాక్టర్ టి భరత్ సేద్యవిభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎం శరత్, విస్తరణ శాస్త్రవేత్త, బి శివ, ఉద్యాన శాస్త్రవేత్త మరియు మండల వ్యవసాయ అధికారి చటర్జీ అశ్వాపురం మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలను గమనించడం జరిగింది అందులో భాగంగా గోపాలపురం గ్రామంలోని మిరప, టమాట, వరి, పత్తి పంటలలో పలు సమస్యలను గుర్తించి రైతులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే టమాటాలో ముఖ్యంగా ఇప్పుడు వర్షాకాలంలో తరచుగా వర్షాలు కురుస్తున్న తరుణంలో ఎండు తెగులు గమనించడం జరిగింది. రైతులు ముందు జాగ్రత్తగా మొక్క మొదల్లలో వేర్లు మొత్తం తడిచేలా బ్లూ కాపర్ అనే మందును మూడు గ్రాములు లీటర్ ని కలిపి మొక్క మొదలలో మొక్క వేర్లు మొత్తం తడిచేలా పోయడం చేయాలి దాంతోపాటు వీలైతే గనక ట్రైకోడెర్మా, సుడోమొనాస్ అనే జీవన ఎరువులు కూడా డ్రిప్పు ద్వారా గాని లేకుంటే డైరెక్ట్ గా మొక్క మొదలులో వాడితే కనుక ఇలాంటి శిలింద్రాలను చాలావరకు నివారణ చేసుకోవచ్చు. ఇదే విధముగా ఈ తరుణంలో మిరపలో కూడా ఎండు తెగులు వచ్చే ఆస్కారం ఉన్నందువల్ల రైతు సోదరులు ముందు జాగ్రత్తగా శిలింద్ర నాశిని లేదా జీవన ఎరువులను మొక్క మొదల్లలో వేర్లు బాగా మొత్తం తడిచేల చేసుకుంటే గనుక శిలీంద్రాల ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించుకోవచ్చు. వరిలో బ్యాక్టీరియా ఎండు తెగులను గమనించడం జరిగినది. దీని నివారణకు గాను ప్లాంటమైసిన్ నాలుగు గ్రాములు, కాపర్ హైడ్రాక్సైడ్ లీటర్ నీటికి కలిపి పంట మొత్తం తడిచేలా పిచ్చికారి చేసుకోవాలి. అలాగే రైతు సోదరులు యూరియా వాడకాన్ని కూడా తగ్గించుకోవడం చాలావరకు మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొనడం జరిగినది.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- హామీలు అమలుచేస్తున్నాం**

**- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రభుత్వ పాలన**

**- మణుగూరు ప్రజాపాలన దినోత్సవంలో ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :**



ప్రజాసంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రభుత్వ పాలన కొనసాగుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాచరికపాలన నుంచి తెలంగాణ సమాజం ప్రజాపాలన దశకు పరివర్తన చెందిన రోజు అని, సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజును పురస్కరించుకొని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రప్రభుత్వం ఎన్నోరకాల ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ప్రజాశ్రేయస్సే కాంగ్రెస్ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్నిహామీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్కార్డుల పాత్ర చాలా కీలకమైందని, గత పదేళ్లపాటు కార్డుల జారీల అప్పటి పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. అందుకే తన ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు తెల్లరేషన్కార్డులు జారీచేస్తుందన్నారు. పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న ఘనత ప్రజాప్రభుత్వానిదే అన్నారు. ఆయన తొలుత తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, రహీంపాష, కూచిపూడి బాబు, గాండ్ల సురేష్, మానస, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :**







మణుగూరు మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవీందర్రెడ్డి, పోలీస్‌స్టేషన్లో సీఐ పాటి నాగబాబు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో టి. శ్రీనివాసరావు, ఫారెస్ట్ డివిజన్ కార్యాలయంలో ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మోయినుద్దీన్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ టి. ప్రసాదరావు జాతీయజెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమం ప్రారంభం

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :**



ఐసిడిఎస్ బూర్గంపాడు పరిధిలోని అశ్వాపురం మండలం అంగన్వాడీ టీచర్స్ కి కేంద్రప్రభుత్వం ద్వారా పోషణ్ భీ పాడాయ్ భీ. శిక్షణ కార్యక్రమం ఈ నెల 15 వ తారీఖు నుండి 17 వ తారీఖు వరకు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పోషణ మాసం కార్యక్రమం ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోషణ మాసం కార్యక్రమం ఈ నెల 17 వ తారీఖు నుండి అక్టోబరు 16 వ తారీఖు వరకు రోజు వారీ కార్యక్రమాలు ఆయా సెక్టార్ల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల వద్ద నిర్వహించుట జరుగుతుందని ఐసిడిఎస్ బూర్గంపాడు సిడిపిఒ రేవతి తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ ధనలక్ష్మి, సావిత్రి, పోషణ అభియాన్ బీసీ శంకర్, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాం

**- జిఎం కృష్ణయ్య**

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అపుడే మనం ఆరోగ్యంగా వుంటామని జిఎం కృష్ణయ్య అన్నాను. భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాలమేరకు సింగరేణి కంపెనీ యాజమాన్యం సూచనల మేరకు బుదవారం ఇల్లందు ఏరియ వైద్య శాలలో స్వచ్ఛత హీ కార్యక్రమం నిర్వచించారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 17వ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు చేపట్టిన స్వచ్ఛత హీ సేవ్యా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇల్లందు ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యకమానికి ముఖ్య అతిధిగా ఇల్లందు ఏరియా జి ఎం వి.కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ, మహాత్మ గాంధీజీ ఎటువంటి భారతదేశాన్ని చూడాలని కలలు కన్నారో అది ఒక్క స్వాతంత్య రాజకీయ భారతమే కాదు పరిశుభ్రమైన అభివృద్ధి చెందిన దేశం కావాలని ఆయన సంకల్పించారు అని ప్రతి సంవత్సరంలో 100 గంటలు మరియు ప్రతి వారానికి 2 గంటలు శ్రమదానం చేసి పరిశుద్ధ తెలంగాణ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటాను. నేను పరిసరాలను అశుభ్రపరచను మరియు వేరే వారిని అశుభ్రం చేయనివ్వను. అందరికంటే ముందు నేను నా కుటుంబాన్నినా పరిసరాలను నా కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతాను అని అన్నారు. శుభ్రత అనేది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, ప్రతి రోజు పాటించాల్సిన అలవాటు. పరిశుభ్రమైన వాతావరణంలోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యం అవుతుంది" అని అన్నారు. "స్వచ్ఛత హీ సేవ్యా కార్యక్రమంలో బాగంగా మొదటి రోజు ఏరియా ఆసుపత్రి ఆవరణలో ప్లాస్టిక్ రహిత, సమాజ నిర్మాణానికి కృషిచేయాలని ప్రతి ఒక్కరు తమ భాద్యతగా భావించి పని స్థలాలను పరిసరాలను శుభ్రపరచుకోవాలని ఇలాంటి



కార్యక్రమాల ద్వారా అందరికి అవగహన కలుగుతుందని అన్నారు అలాగే పరిసరాలు శుభ్రంగా ఉంటె మనం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. తరువాత ఆసుపత్రి ఆవరణలో ఉన్న పరిసరాలను శుభ్రపరచి చెత్తను ఊడ్చి ఎత్తివేశారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ యస్వోటు జియం జాకీర్ హుసేన్, డి.యై.సి.యం.ఓ. డాక్టర్ జి.వి.నరసింహ రావు, డిజియం (సివిల్) రవికుమార్, డిజియం (యఫ్ ఎ) మధు బాబు, ఏరియా పుర్చేసే అధికారి దిలీప్ కుమార్, ఎన్విరాల్మెంట్ అధికారి సతీష్ డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి.శ్యాం ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి అజయ్, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముమ్మాటికి విలీన దినోత్సవమే..

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :



అధికారికంగా తెలంగాణ విలీనదినోత్సవం గా జరపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ అన్నారు . బుధవారం ఇల్లందు పట్టణం లోని పాత బస్టాండ్ ఏరియాలో మనుబోతుల కొమరయ్య విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విట్టల్ రావు భవనం నందు జరిగిన సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య మాట్లాడుతూ తెలంగాణవిలీన దినం కాకుండా ఇంకా ఏ పేరు పెట్టిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని విస్మరించటమే అవుతుందని, రాచరికం రద్దుకై జరిగిన ప్రజా పోరాటానికి మతం, కులం రంగు రుద్దుద్దన్నారు నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ ప్రభువుల అణచివేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మాతృ భాష కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి, విముక్తి కోసం మట్టి మనుషులు చేసిన తిరుగు బాటు ధిక్కార స్వరం. బాంచన్ దొర కాల్మొక్త అన్న వెట్టి మనిషి దొర ఏందిరో నీ దొరతనం ఏందిరో అంటూ బందూకులు పట్టిన కమ్యూనిస్టు పోరాట మన్నారు . హైదరాబాద్ సంస్థాన రాజు జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు దాదాపు 90 శాతందొరలు నిజాం నవాబుకు గులాములుగా దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం, మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగింపులు చేయడం, బతుకమ్మలు ఆడించడం , మానభంగాలు చేయడం లాంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందార్లు, జాగీర్దార్లు, దేశ్ముఖ్లు హిందువులు ముస్లిములు ఉన్నారు. అదే విధంగా నిజాం రాజు అరాచకాలకు నిరుపేదలైన మధ్యతరగతి ముస్లింలు, హిందువులు లక్షలాది మంది పట్టణాలలో కూలి నాలి చేసుకుంటూ ఉండేవారు. గ్రామాలలో సెంట్ భూమి కూడా లేని వ్యవసాయ కూలీలుగా పాలేరుగా అనేక చేతువృత్తులు చేసుకుంటు పంచర్ షాపులలో లారీలలో క్లీనర్లుగా మెకానికల్ గా భాంచంద్ దొర అంటూ బానిస బ్రతుకులు బతుకుతున్న ఆ బ్రతుకుల్ని చూసి కమ్యూనిస్టు నాయకులు కళ్ళు ఎర్ర చేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతోఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పేద రైతాంగం జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముస్లింలు హిందువులు కలిసి పోరాటం కుల, మతాలకు పూలమడం త్యాగాలను చరిత్రను అవమానపర్చడమే. అవుతుందని భూమి కోసం, భుక్తి కోసం, దాస్య విముక్తి కోసం చేసిన పోరాటంలో అణగారిన ముస్లిమైనా, హిందులైన నా అన్నదమ్ములే. అణిచివేసే ఫ్యూడల్ ప్రభువును మెడలు వంచి తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేసిన ఘనత కమ్యూనిస్టులదే నని హిందూవైనా, ముస్లిమైనా వారి వర్గం, వర్గస్వభావమొక్కటే. ఇటువంటి మహోజ్వల పోరాట చరిత్రకు మతం రంగు పులమడానికి ఆనాటి పోరాటంలో ఇసుమంత పాత్ర లేని ఆర్ఎస్ఎస్ గానీ, ఈనాటి బిజెపి గానీ తమ మత ఉన్మాదంతో ఓట్ల రాజకీయాల నేపథ్యంలో ఆర్ఎస్ఎస్, దాని ప్రతినిధి అయిన బిజెపిలు నేడు మతాలు, కులాలతో సంబంధం లేకుండా అందరూ ఒక్కటై తమ భూమిని తాము కాపాడుకోవడానికి వెట్టి చాకిరి నుండి విముక్తి కావడానికి చేసిన మహత్తర పోరాటానికి మతం రంగు పులమడానికి ప్రయత్నిస్తున్నారు. రజాకార్ల దాడుల్లో హిందూ పురుషులను ముస్లిం మహిళలు, అలాగే ముస్లిం పురుషులను హిందూ మహిళలు తమ కొంగుచాటున దాచిపెట్టి కన్నతల్లులు బిడ్డలను కాపాడుకున్నట్లుగా కాపాడే ఘటనలుఈ సాయుధ పోరాటంలో ఉన్నాయి. అన్నదమ్ముల్లా కలిసి అన్ని మతాల వారు జరిపిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమే ఎవరైన దేశ భక్తులు ఎలా అవుతారన్నారు. ముస్లిం రాజు అయిన నిజాం నవాబు అయిన రాజ్యాన్ని పటేల్ సైన్యం ఓడిరచి విమోచన చేసినట్లుగా వాదనను చేస్తూ ఈ పోరాటాన్ని ముస్లీం రాజుకు, హిందూ ప్రజలకు జరిగిన పోరాటంగా చిత్రీకరించడానికి బిజెపి కుట్రలు చేస్తుందని, 4500 మంది కమ్యూనిస్టుల ప్రాణ త్యాగాలతో తెలంగాణను విలీనం చేసిన ఘనత కమ్యూనిస్టులదన్నారు. ప్రభుత్వం అధికారికంగా విలీన దినోత్సవాన్ని జరపాలని అదే తెలంగాణ సాయుధ పోరాట వీరులకి ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ భావిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ మండల కార్యదర్శి బాస శ్రీనివాస్, బొబ్బిశెట్టి సత్యనారాయణ,ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్ , ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు గుగులోతు కృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్రకళ, ఉడుత ఐలయ్య, వడ్ల శ్రీనివాస్, బొల్లి కొమరయ్య, బాసపాక రవి, తడికల శ్రీలక్ష్మి, గుడిపల్లి భాస్కర్, కావేటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సమైక్యతా దినోత్సవం..

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:



జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయం నందు జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మాట్లాడారు. నిజాం నిరంకుశత్వ, రాచరిక పాలనకు తెరపడిన రోజు సెప్టెంబర్ 17 అన్నారు. రెండు శతాబ్దాలుగా హైదరాబాద్ సంస్థానాన్ని ఏలి తెలంగాణ ప్రజానీకాన్ని కట్టు బానిసలుగా చేశారన్నారు. దానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారన్నారు. ఆ పోరాటాలలో అనేకమంది నిజం పాలకుల దౌర్జన్యాలకు బలయ్యారన్నారు. చిట్టచివరకు భారత సైన్యం రంగప్రవేశంతో దేశం మొత్తానికి 1947 ఆగస్టు 15న, స్వాతంత్రం వస్తే తెలంగాణ ప్రజానీకానికి మాత్రం స్వేచ్ఛ వాయువులు పీల్చిన రోజు 1948, సెప్టెంబర్ 17న అని గుర్తు చేశారు. భారత సైన్యం దాటికి తట్టుకోలేక నాటి నిజాం నవాబు ఉస్మాన్ అలీ ఖాన్ లొంగిపోయి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని తెలిపారు. అయితే అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిజాం పాలనను తలపించేలా వ్యవహరిస్తే ఆ నిర్బంధాలకు వ్యతిరేకంగా కెసిఆర్ 14 ఏళ్ల రాష్ట్ర సాధనకై ఉద్యమించారన్నారు. అనంతరం తెలంగాణ ఏర్పాటు తర్వాత తొలి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మిన ప్రజలు కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొస్తే మళ్లీ పాత రోజులను గుర్తుకు తెస్తున్నారని ఆవేదన చెందారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా రానున్న కాలంలో ప్రజలందరూ పోరాడి నాటి విమోచన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కదలాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలువేరు సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, జెకె శ్రీను, దేవిలాల్, రేణుక, లలిత, పద్మ, తార, లాల్ సింగ్, సరిత, బండారి శ్రీను, పోశం, ఘాజి, గిన్నారపు రాజేష్ తదితరులు ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఘనంగా విమోచన దినం..

**- విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసిన బిజెపి..**

ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:



తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఇందిరానగర్ లో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగరవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ 75వ, పుట్టినరోజు వేడుకల సందర్భంగా సంజయ్ నగర్ లోని ఎంపీపీఎస్ పాఠశాల నందు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, ప్లేట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బట్టు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రధాన మంత్రి మోడీ సామాన్య స్థితి నుండి ఉన్నత స్థానానికి ఎంతో కష్టపడి ఎదిగాడన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ముందుకు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్, శ్రీకాంత్, జానకిరామ్, నరసింహారెడ్డి, బుచ్చయ్య, ఇంద్ర కుమార్, పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాలి..

**- విమోచన దినోత్సవంలో రంగనాథ్..**

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:



దశాబ్దాల తరబడి అమరులు చేసిన త్యాగాలు, కెసిఆర్ లాంటి నాయకుడు చేసిన పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర సిద్ధించిందని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాలని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని జగదాంబ సెంటర్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన ఏడాది తర్వాత భారత సైన్యం దాటికి తట్టుకోలేక హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం నవాబు దేశంలో విలీనం చేశాడన్నారు. అనంతరం రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ పాలన కూడా నిరంకుశంగా వ్యవహరించడంతో అనేక ఉద్యమాలు రాష్ట్ర సాధన కోసం జరిగాయి అన్నారు. కెసిఆర్ లాంటి నేత చేపట్టిన మలిదశ తెలంగాణ ఉద్యమం 14 ఏళ్లు కొనసాగిన అనంతరం రాష్ట్ర సిద్ధించిందన్నారు. పదేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనించిందన్నారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలకు ప్రజల మోసపోయారు అన్నారు. రైతుల దగ్గర నుండి అనేక వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, ఇప్పుడు మాకు మళ్ళీ కేసీఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు కార్యకర్తలు, నాయకులు ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నాయకులు అబ్దుల్ నబీ, జబ్బార్, వసంత్, శ్రీను, సనా రాజేష్, రాజశేఖర్, వీరస్వామి, ఇమ్రాన్, రఫీ, ఉమ తదితరులు ఉన్నారు.

# మండలంలో పర్యటించిన మంత్రి తుమ్మల

## త్వరలో జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్శిటీ

దమ్మపేట, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వారావుపేటనియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి బుధవారం దమ్మపేట మండలంలోపర్యటించారు. ఈ క్రమంలో మండల పరిధిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్‌స్కూల్‌ను సందర్శించిన మంత్రి పాఠశాలలో నూతనంగా నిర్మించ తలపెట్టినప్రహరీ గోడ, స్టాఫ్ రూమ్స్, బాయ్స్ హాస్టల్ అదనపు తరగతి గదులకుశంకుస్థాపన చేశారు. అదే పాఠశాలకు అడ్వాంట కంపెనీ వారు అందించినకంప్యూటర్ ల్యాబ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి కంపెనీయాజమాన్యాన్ని అభినందించారు. పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోటేబుల్ టెన్నిస్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మలమాట్లాడుతూ గిరిజన ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, తానుచదువుకునే రోజుల్లో నడిచి పాఠశాలకు వెళ్ళేవాడినని, పై





చదువులు చదవడానికిదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకున్నానని తెలిపారు. అందుకే తనకు అవకాశంవచ్చినప్పుడల్లా దమ్మపేట మండలంలో ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యంకల్పించి పాఠశాలలు, కళాశాలలు కట్టించానని అన్నారు. గండుగులపల్లికి ఏకలవ్యపాఠశాలను పోరాడి తీసుకువచ్చానని, దమ్మపేట మండలాన్ని అన్ని రంగాల్లోప్రథమస్థానంలో నిలిపానన్నారు. అంబానీ, ఆదానీ పిల్లలు ఎలాంటి సదుపాయాలతోచదువుకుంటున్నారో అలాంటి విద్యను గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలోవిద్యార్థులకు బోధిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజప్పించి ఖనిజ సంపద ఎక్కువగా వున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ ని నెలకొల్పబోతున్నామని, ఆ యూనివర్సిటీకి ఎన్నోసంస్కరణలు తీసుకువచ్చిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరుపెడుతున్నామని తెలిపారు. అనంతరం గండుగులపల్లిలో కమ్యూనిటీ హాల్ నుప్రారంభించారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగాఅంగన్వాడీ టీచర్లకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్, భద్రాచలం ఐటీడీఏ పీవో బిరాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా వైద్యాధికారిణి జయలక్ష్మి ,జిల్లా పరిపాలన అధికారి విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి , డీసీహెచ్ఒరవుబాబు, డీఏఓ బాబురావు, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసంరాణి, సొసైటీ చైర్మన్ యెల్లిన రాఘవరావు, కాంగ్రెస్ శ్రేణులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పేటలో విశ్వకర్మ జయంతి కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త):



మండల కేంద్రం అశ్వారావుపేటలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మకు పూజలు చేశారు. ఈకార్యక్రమంలో వానపల్లి మంగాచారి, సత్యనారాయణ, రంగు ఈశ్వరాచారి, అరిగోగోపాలస్వామి, శ్రీనివాస్, శ్రీరామోజు వరప్రసాద్, గోకవరపు శంకరాచారి, జగదీష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం





అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త): సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన(ప్రజాపాలన) దినోత్సవ వేడుకలు బుధవారం మండలవ్యాప్తంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేజారె ఆదినారాయణ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసిజాతీయ పతాకాన్ని ఎగుర వేసి గౌరవ వందనం నిర్వహించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలనలో మా ప్రభుత్వం ప్రజలతో కలిసిపనిచేస్తుందని అన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో, మున్సిపాలిటీ కార్యాలయంలోమున్సిపల్ కమీషనర్ నాగరాజు, నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘు కార్యాలయంలో చైర్మన్ నిర్మల పుల్లారావు, వ్యవసాయ కళాశాలలో డీన్‌హేమంత్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఎందరో మహనీయులత్యాగాలతో సాధించిన స్వేచ్ఛ స్వతంత్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

అశ్వారావుపేట రూరల్, ౼ (ప్రభాతవార్త): అశ్వారావుపేట మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణవిమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బస్టాండ్ సెంటర్లో జాతీయజెండా ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెట్ట వెంకటేష్ మాట్లాడుతూ నిజాంనిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలకు విమోచనం కలిగించడంలో సర్దార్‌వల్లభభాయ్ పటేల్ పాత్రను గుర్తు చేసుకున్నారు. భారత ఏకీకరణలో 'ఐరన్‌మాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన పటేల్ ధైర్యవంతమైన నిర్ణయాలు, రాజకీయ్యనెపుణ్యం వల్లే 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచనం సాధ్యమైందనిపేర్కొన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజునుపురస్కరించుకొని బిజెపి కార్యకర్తలు మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తంచేశారు. ప్రభుత్వ హాస్పిటల్లో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లుపంపిణీ చేశారు. స్థానిక అమ్మ సేవాసదనంలో వృద్ధులకు ఫ్రూట్స్, బ్రెడ్‌పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎస్టిటి కొండ,జిల్లా కార్యదర్శి మద్దాల దేవి, ప్రధాన కార్యదర్శులు రాయుడు ఆంజనేయులు,పమిడి లక్ష్మీ నారాయణ, చైనెవరపు రాజేష్, చిట్టి శ్రావణ్ కుమార్ శర్మ,మండల కార్యదర్శి శీమకుర్తి తాత శ్రీనివాసరావు, సొలస పుష్కర కుమార్,కుమార్ రాజా, కణితి సింహాచలం, శీమకుర్తి సుబ్బారావు, బుడిపుటి శ్రీను,బాణాల సునీత, కలకోటి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## దినసరి కార్మికులకు బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): వసతిగృహాల్లో పనిచేసే దినసరి కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వంస్పందించక పోవడం సిగ్గుచేటు అని మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తివ్యాఖ్యానించారు. బుధవారం మండలంలోని అనంతారం గ్రామంలో ఆశ్రమ పాఠశాల వద్దదినసరి కార్మికులు సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెనుమండల బీఆర్ఎస్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రూ.26,400లవేతనం చెల్లించేవారని, కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ప్రభుత్వం ఆ కనీస వేతనం నుండి కోతలు విధించడం చాలా దుర్మార్గపు చర్య అని,ఇప్పుడు కనీస వేతనం రూ.11 వేలకు కుదించడం సరైనది కాదని వారు ఆగ్రహంవ్యక్తం చేశారు. పిల్లలకి వండి పెట్టే వారు సమ్మెలు నిర్వహిస్తే పిల్లలకుఅన్నం వండి పెట్టే ది ఎలా, పిల్లలకి భోజనం ఎలా సమయానికి అందుతుందనేదిఆలోచన చేయక పోవడం కూడా



ఈ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు.తక్షణమే ప్రభుత్వం డైలీ వేజ్ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించిజీవో నెంబర్64ని ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్‌రావు, బరగడ కృష్ణ, వగ్గేల పూజ,మండపాటి మోహన్ రెడ్డి, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ,జుజ్జురపు శ్రీరామమూర్తి, ఈదర రాంబాబు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో విమోచన దినోత్సవం

దమ్మపేట, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త):



మండల కేంద్రం దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సెప్టెంబర్ 17విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సంజీవరెడ్డి, పగడాల రాంబాబు, కక్కిరాలరమేష్, దారా నాగేశ్వరావు, యార్లగడ్డ బాబు, గడ్డిపాటి సత్యం, దారా మల్లిఖార్జునరావు, గాజుబోయిన ఏసు,మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఒకేరోజు నలుగురికి పురుడు

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ రాధ రుక్మిణిపర్యవేక్షణలో డాక్టర్ మోనిక బుధవారం ఒక్క రోజే నాలుగు పెద్ద ఆపరేషన్‌లుచేసి నలుగురు పిల్లలకి పురుడు పోశారు. వారిలో ఒకరు ప్రాణాపాయ స్థితిలోఉన్న ఎదురు కాళ్లతో ఒకరు జన్మనిచ్చారు. పుట్టిన నలుగురు లో ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఇక్కడ జరుగుతున్న వైద్యానికిఅశ్వారావుపేట చుట్టూ ప్రక్కల వున్న మారు మూల గిరిజన గ్రామాల నుండి రోగులుహాస్పిటల్‌కి అధిక సంఖ్యలో వస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లిఖర్చు తో కూడుకున్న వైద్యాని ఉచితం గా అందిస్తున్న



హాస్పిటల్ సిబ్బందినిరోగి తాలూకా బంధువులు అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణసహకారంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిసిహెచ్ఎస్ రవి బాబుసూచనలు ప్రకారం మేము వైద్యం చేసుకుంటూ రోగులకు సేవ చేస్తున్నామని రాధరుక్మిణి అన్నారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ మోనిక,ఆసుపత్రి హెచ్ఎస్ మంగతాయారమ్మ, ఓటి నర్సింగ్ ఆఫీసర్ సుజాత, ఎంఎన్ఓసాంబయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరో రోజుకు చేరిన దినసరి కార్మికుల సమ్మె

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త)



:ఆశ్రమ పాఠశాలలో పనిచేసే కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె బుధవారంతో ఆరు రోజుకు చేరుకుంది. కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ గెజిట్ ప్రకారం పాత పద్ధతిలోని వేతనాలు చెల్లించాలని పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాల వద్ద కార్మికులు బుధవారం రోజు రోడ్డు ఉడ్చి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ దినసరి కార్మికులకు వేతనం తగ్గించే 64 జీవన వెంటనే రద్దు చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మురారి రఘు, అప్పారావు, రామలక్ష్మి ,గోవిందమ్మ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాల ఫలితమే ప్రజా పాలన

కొణిజర్ల సెప్టెంబర్ 17 ప్రభాత వార్త : ప్రజా పోరాటాల ఫలితమే ప్రజాపాలనకు పునాదులు వేసిందని స్థానిక కొణిజర్ల మండల తహశీల్దార్ నారపోగు అరుణ అన్నారు. బుధవారం సెప్టెంబర్ 17 న ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కొనిజర్ల మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు. కొనిజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆర్ ఉపేంద్రయ్య, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నారపోగు అరుణ జాతీయ జెండా ఆవిష్కరించి,వందనం సమర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అరుణ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో నిజాం, పాలకుల దురహంకారం మొదలుకొని, దొరలు, భూస్వాముల, జమీందారులు,రజాకార్ల,దోపిడీలకు, బలౌతున్న ప్రజలు ఆకలి కేకల ఆర్తనాదాలతో అలమటిస్తూ గడీల పాలనలో మగ్గుతున్న ప్రజలను విడిపించి, గడీల పాలనకు చరమగీతం పాడాలని ప్రజా ఉద్యమ బావుటాతో వ్యతిరేకించిన కమ్యూనిస్టులు, కవులు, కళాకారులు, మేధావులు, పత్రికలు తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పి ప్రజా పోరాటాలతో ఉవ్వెత్తిన ఎగిసిన ఉద్యమంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య మొదలుకొని బందగి, చాకలి ఐలమ్మ పోరాటాల స్ఫూర్తితో నిజాం, పాలకులపై కొనసాగిన పోరాటంలో నాలుగువేల మంది అమరుల ప్రాణత్యాగ ఫలితమే దొరలు, దోపిడీలు,నిజాం పాలన నుండి 1948 సెప్టెంబర్ 17న విముక్తి పలికి నాటి నుండి నేటి తెలంగాణ ప్రజాపాలనకు పునాదులు వేసిందని



కొనియాడారు.నేటి ప్రజా పాలనలో పాలకులుగా ఉన్న మేము ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.అనంతరం ఎంపీడీఓ ఉపేంద్రయ్య మాట్లాడుతూ నాటి మహనీయుల ప్రాణ త్యాగ పోరాటాల స్ఫూర్తి ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్ర సాధనకు, ప్రజా పాలన సాకారమైందని, అమరులు, పోరాట యోధుల కీర్తి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# గ్రామాల పరిశుభ్ర స్వచ్ఛత హీ సేవ లక్ష్యం

కారేపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త గ్రామాల్లో పరిశుభ్రత లక్ష్యంగా ప్రజల భాగస్వామ్యంతో పూర్తిచేయాలని సంకల్పంతో స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ఎంఈఓ జయరాజు లు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో బుధవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం ప్రారంభించారు గ్రామాల్లో 15 రోజులపాటు నిర్విరామంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. విద్యార్థులు అధికారులచే కారేపల్లి ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించి స్వచ్ఛత నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూస్వచ్ఛతా హీ సేవకే కార్యక్రమం కింద ప్రతి పల్లెలో పారిశుధ్య పనులు, శ్రమదానం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మహాత్మా గాంధీ ఆదర్శాలతో, ప్రజల శ్రమదానం ద్వారా ప్రతి పంచాయతీలో స్వచ్ఛతా దినోత్సవం చేపడతామన్నారు. గాంధీజీ పునాది వేయించిన స్వచ్ఛతా సందేశం ఆధారంగా గ్రామాలు స్వచ్ఛంగా మారేలా చర్యలు తీసుకుంటామన్నారు.స్వచ్ఛతా ప్రాధాన్యంపై విద్యాలయాల్లో విద్యార్థులకు క్విజ్ పోటీల నిర్వహణ, పారిశుద్ధంపై అవగాహన కల్పించేందుకు పలు చర్యలు తీసుకోనున్నారు. పిల్లలకు స్వచ్ఛతా ప్రాముఖ్యతను పాఠాల ద్వారా



అందించడం ద్వారా, వారిలో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తామన్నారు.పరిసరాల పరిశుభ్రతను జీవన విధానంగా మార్చుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి పౌరుడు స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగస్వామిగా మారి, స్వచ్ఛభారత్ దివస్ ద్వారా చురుకుగా పాల్గొనాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి పంచాయతీ కార్యదర్శి గుగులోతు నెహ్రు విజయ్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# భరోసా లేని జీపీ కార్మికుల బతుకులు

కారేపల్లి : సెప్టెంబర్ 17 ప్రభాతవార్త గ్రామపంచాయతీ కార్మికుల బ్రతుకులు ప్రభుత్వ భరోసా కు నోచుకోవటం లేదని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా మహాసభ బుధవారం కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా హాజరైన చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ ప్రాణాలు పణంగా పెట్టి పంచాయతీ కార్మికులు ప్రజలకు ఆరోగ్య రక్షకులుగా పని చేస్తున్నారన్నారు. 1981 నుండి పంచాయతీ కార్మికులుగా పని చేస్తున్నా నేటికి పర్మినెంట్ కాని పరిస్థితి ఉందన్నారు. జీపీ వర్కర్లను కనీసం కార్మికులుగా గుర్తించటం లేదని, ఈఎస్ఐ, పీఎఫ్, భీమా వంటి సౌకర్యాలు కల్పించకుండా పని చేయిస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు పెంచినట్లు పెంచి మల్టీపర్పస్ విధానాన్ని తీసుకవచ్చి వెట్టిచాకిరికి మార్గం చూపిందన్నారు. ఎంపీడబ్ల్యూ విధానంలో సమయపాలన లేక సరైన, సకాలంలో వేతనాలు లేక కుటుంబాలు అవస్థలు పడుతున్నారనితెలిపారు. రాష్ట్రంలోని 92 వేల మంది పంచాయతీ వర్కర్లకు గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు ప్రతి నెల ఫస్ట్ తేదిన ఇస్తానని జనవరి!!2024 మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి దానిని అమలు చేయటం లేదన్నారు. కార్మికుల సమస్యలపై మంత్రులకు విన్నవిస్తే సానుకూలంగా స్పందించటమే తప్ప అమలుకు చొరవ చూపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



విద్యార్హత ఉన్న వర్కర్లకు పదోన్నతి, కనీస వేతనం రూ. 26 వేలు, ఉద్యోగ భద్రత, ఎంపీడబ్ల్యూ విధానం రద్దు వంటి సమస్యలపై ఐక్య పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని కోరారు. మహాసభలలో కార్మికుల సమస్యలపై పోరాట కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కారేపల్లిలో జీపీ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్, బండ్ల అప్పిరెడ్డి, జిల్లా అధ్యక్షకార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కే.నాగరాజు, పెరుమళ్ళ మోహన్ రావు, నాయకులు కే.నరేంద్ర, బషీరుద్దీన్, ఎస్‌కె. హుస్సైన్, ఎస్.నాగేశ్వరరావు, కొండబోయిన నాగేశ్వరరావు, వజ్జా రామారావు పాల్గొన్నారు.

# కేజీబీవీని సందర్శించిన తాసిల్దార్



కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : పాత లింగాల గ్రా మంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయాన్ని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ బు ధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయం నిర్వహణ,బా లికల హాజరు,ఉపాధ్యాయుల బోధన,ప నితీరు,రికార్డులు,రిజిస్టర్లు,స్టోర్ రూమ్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో మెనూ అమలును కూడా పరిశీలించారు.అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక స మావేశం నిర్వహించారు.ఉత్తమ ఫలితా ల సాధనకు కృషి చేయాలని కోరారు.బా లికల కష్టపడి కాకుండా ఇష్టపడి చదవా లని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ విద్యా లయం స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ స్వాతి, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలను తనిఖీచేసిన భట్టి

వైరా వార్త రూరల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: మునలిమడుగు గ్రామంలోని రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యార్థినులతో ముచ్చటించారు.అధ్యాపకులు బోధనలు, పాఠ్యాంశాలు, మౌలిక సదుపాయాలు,డైట్ చార్ట్ ప్రకారం ఆహారం అందిస్తున్నారా.అని బాలికలను ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్ణయించిన డైట్ మెనూ ప్రకారం ప్రతిరోజు గుడ్డు,అదేవిధంగా చార్ట్ ప్రకారం చికెన్, మాంసాహార వంటలను అందిస్తున్నారని చెప్పారు. పాఠ్యాంశాలను అధ్యాపకులు చక్కగా బోధిస్తున్నారని స్టడీ అవర్స్ లో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు సందేహాలు వచ్చిన కానీ వెంటనే వివరిస్తున్నార చెప్పారు. భట్టి గురుకుల పాఠశాలలోని తరగతి గదులను, వంటశాలని తనిఖీ చేశారు.ప్రభుత్వం నిర్ణయించిన మేరకు విద్యార్థినులకు డైట్ మెనూతో పాటు బాలికలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం స్వగ్రామంలో రిటర్నింగ్ వాల్ పనులను పరిశీలించి త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు..




# జిల్లాస్థాయి అవార్డు పొందిన లావుడియా తండా హెచ్‌ఎం



కారేపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గల లావిడియా తండా పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు కే లోతు రాములు చౌహాన్ కు ఇటీవల నిర్వహించిన టీఎల్ఎం మేళాలో జిల్లాస్థాయి టిఎల్ఎం మేళా నందు తెలుగులో బెస్ట్ టి ఎల్ ఎం అవార్డు లభించింది. ఐటిడిఏ పరిధిలోని పాఠశాలలకు సంబంధించి భద్రాచలంలో గిరిజన భవాని యందు ముగిసిన 50 పాఠశాలలకు చెందిన టిఎల్ఎం మేళాలో విద్యార్థులకు సంబంధించి సామర్థ్యాల గుర్తింపులో ప్రదర్శించిన అంశాలకు లావుడియా తండా పాఠశాలకు చెందిన హెచ్ఎం కు జిల్లాస్థాయి అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.ఐటీడీఏ పీవో అధికారులు హెచ్ఎం కు మంగళవారం జిల్లాస్థాయి అవార్డుతో పాటు ప్రశంసా పత్రం మెమొంటోను అందజేశారు.అదేవిధంగా మేకల తండా ఆశ్రమ పాఠశాలకు చెందిన మా లోతు బాలు గోవిందరాలకు చెందిన సరస్వతి లను అధికారులు ప్రశంసా పత్రం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో సులభ రీతిలో అర్థమయ్యేలా ప్రచురించిన ఉద్దేపకం ఒకటి రెండు పుస్తకాలు మంచి పరిజ్ఞానాన్ని అందిస్తున్నాయన్నారు. ప్రాథమిక విద్యలో విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల పట్ల అవగాహన కల్పిస్తే వారి ఉన్నతికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో బి రాహుల్ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ ఏసీఎంవో లాకావత్ రాములు ఎస్ సి ఆర్ పి బానోతు బాల తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



కారేపల్లి: సెప్టెంబర్ 17 ప్రభాతవార్త మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన రైల్వే సబ్ కాంట్రాక్టర్ గుగులోత్ వెంకట్రావు(52)మంగళవారం రాత్రి గుండెపోటుతో మమరణించారు.బుధవారం వైరా మాజీ ..ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ మృతుడి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుడి భార్య కుమారులు అనిల్ ,బబ్లూ లను కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి వాంకుడొత్ జగన్ నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, డైరెక్టర్ బాణోత్ హిరాలాల్ ,మాజీ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, ఏఎంసి మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, నాయకులు అజ్మీర వీరన్న, బాణోత్ రాందాస్, భూక్య కిషన్, భూక్య మోతిలాల్, జర్పుల ప్రసాద్, హరిదాస్, వాంకుడొత్ విజయ్, భూక్య రాంకిషోర్ పాల్గొన్నారు.






# సత్తుపల్లిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు...

## - క్యాంపు కార్యాలయంలో జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే...



**సత్తుపల్లి సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త) :**

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో బుధవారం అధికారులు అనధికారులు జాతీయ జెండాను ఎగరవేసి అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జెండా ఎగరవేశారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కే నరసింహ, మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దారు పున్నం సత్యనారాయణ, ఏసిపికార్యాలయంలో ఏసిపి అనిశెట్టి రఘు, పోలీస్ స్టేషన్లో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ కార్యాలయంలో ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయంలో డి ఈ రాములు, జేఈలు, కిష్టారం, ఓసీల్లో ప్రాజెక్టు అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాద్, ఎం వి నరసింహారావు, రాములు జాతీయ జెండాను ఎగరవేసి సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ రాష్ట్రానికి స్వతంత్రం వచ్చింది ఆనాటి నిజాం పరిపాలకుల గడిల్లో జీవించిన ప్రజలు అందరు కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో మన తెలంగాణనీ భారతదేశంలో కలుపుకోవడం జరిగిందని అన్నారు. అప్పటినుంచి ప్రజలందరూ కూడా స్వేచ్ఛ వాయువుగా జీవిస్తూ వారి వారి హక్కుల గురించి తెలుసుకొని గౌరవంగా బతకడం జరుగుతుంది. నిజాం పరిపాలికల మధ్యలో జీవించిన మనం వారి కట్టడిలో జీవించిన మనం 1948 సెప్టెంబర్ 17 నుంచి స్వతంత్రంగా ఎంతో సంతోషంగా జీవిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సత్తుపల్లి మండల,పట్టణ పార్టీ, అధ్యక్షులు శివ వేణు, గాదే చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, దొడ్డా శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, పింగళి శామ్యూల్, కమల్ పాషా, వెల్ది జగన్మోహన్ రావు,మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు,సత్తుపల్లి నియోజకవర్గం ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు సందీప్ గౌడ్,సామేలు, ఐ.శ్రీను, విరివాడ భూషణం, తదితరులు పాల్గొన్నారు..

# అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు...

**సత్తుపల్లి సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త) :**




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగనవాడి టీచర్లకు పోషణ్ బి పడయ్ బి మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులు కార్యక్రమం రెండో రోజు అయిన బుధవారం మాల్ న్యూట్రిషన్ గురించి అంటే లోప పోషణ తో ఉన్న పిల్లలను ఎలా మనము సామాన్య స్థితికి తీసుకురావాలి అనే అంశం మీద చర్చించడం జరిగింది. లోపపోషణతో ఉన్నవాళ్లకు ఏ విధమైన ఆహారపు అలవాట్ల ద్వారా మనము సామాన్య స్థితికి తీసుకురాగలము, అదేవిధంగా ఏ విధమైన ఫుడ్ ని మనం అందించాలి గ్రోత్ మానిటరింగ్ ఎల్లా నిర్వహించాలి లోప పోషణ తో ఉన్న పిల్లలను ఎస్ ఎస్ ఎఫ్ పి లో ఎలా నమోదు చేయాలి అతి తీవ్ర లోప పోషణ నుంచి సమానస్థితికి తీసుకురావచ్చు అనే అంశం గురించి గంగజాలం , కమల మాట్లాడటం జరిగింది. అదేవిధంగా జిల్లా ఐసిపిఎస్ నుంచి డిసిపిఓ విష్ణు వందన 1098 మిషన్ వాత్సల్య గురించి చైల్డ్ మ్యారేజ్ గురించి చైల్డ్ అబ్యూస్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మెహర్నిస్సా బేగం, సూపర్ వైజర్స్ గంగాజలం, వసంత రాణి, భవాని, మహాలక్ష్మి, కమల, రజిని, రమాదేవి, సుజాత, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ప్రసాద్, ఆఫీస్ స్టాఫ్వెంకటేశ్వర్లు, విజయ్, ప్రసాద్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# భాజపా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం...

## - శిబిరాన్ని ప్రారంభించిన బిజెపి నేత నంబూరు



**సత్తుపల్లి సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త) :**

తెలంగాణ విమోచన దినోత్సవం,భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవ సందర్భంగా బుధవారం సత్తుపల్లిపార్టీ కార్యాలయంలోమెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరంప్రధాని నరేంద్ర మోడీ 75 వ పుట్టిన రోజు సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బీజేపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు, ఈ రక్తదాన శిబిరంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు కళాశాలల యువకులు విరివిగా పాల్గొన్నారన్నారు. మోడీ 75 వ పుట్టిన రోజు కాబట్టి 75 యూనిట్ల రక్తాన్ని దాతల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదనరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నగడ్డల నరేష్, మాజీ కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, మండల అధ్యక్షులు బాణోత్ విజయ్, శాలి శివ కృష్ణ, బొర్రా నరసింహారావు, గొర్ల ప్రభాకర్ రెడ్డి, పర్సా రాంబాబు, , పాలకొల్లు శ్రీనివాస్, ఆపతి రామారావు, దొడ్డపనేని కృష్ణయ్య, భీమిరెడ్డి బాలకృష్ణా రెడ్డి, రెహ్మతుల్లా, మందా శివ, సాయి, చీకటి వసంతరావు, చంద్రమోహన్ రెడ్డి, అప్పారావు, మాదిరాజు శ్రీనివాస్, కిరణ్, కృష్ణారావు, సుధాకర్, మంగేశ్వరరావు, మహేష్, మేరుగు శేషగిరి, ఈడా గణేష్, శివ, శేఖర్, అశోక్, కార్తిక్ యాదవ్, దుర్గా, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# ముత్తగుడెంలో విజయవంతమైన జనసురక్షా కార్యక్రమం

**పెనుబల్లి, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని ముత్తగుడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన జనసురక్షా కార్యక్రమం విజయవంతమైంది. రైతులు, స్వయం సహాయక సంఘం (ఎస్ హెచ్) సభ్యులు, వృద్ధులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్బీఐ ఖమ్మం రీజనల్ మేనేజర్ బీర రాజశేఖర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సీఐ ఎం.ఎల్.ఎం లింగయ్య, ఎల్డీఎం రవి ప్రసాద్, వి.ఎం బంజార ఎస్ఐ వెంకటేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం. మోహన్ రావు, ఎస్బీఐ వి.ఎం. బంజర్ బ్రాంచ్ మేనేజర్ ఆర్. వెంకటేష్, మేనేజర్ (ఎఫ్.ఐ) వసంత్, డిప్యూటీ మేనేజర్ డి. సురేష్, గ్రామ పెద్ద జి. మాధవ రెడ్డి, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు. కస్టమర్ సర్వీస్ పాయింట్లు (సిఎస్పిలు) సహకారంతో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో అక్కడికే వచ్చి రీ కెవైసి ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకున్నారు. బ్యాంక్ కు వెళ్లకుండా స్థానికంగా సేవలు అందడం అందరినీ సంతృప్తిపరిచింది. కార్యక్రమంలో అధికారులు రీ కెవైసి యొక్క ప్రాముఖ్యత, సామాజిక భద్రత పథకాలు, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డిబిటి), బ్యాంకు ఖాతాలు, బీమా పాలసీల కోసం నామినేషన్ సౌకర్యం గురించి వివరించారు. అలాగే, సైబర్ మోసాలు ఎలా జరుగుతాయో, వాటిని ఎలా నివారించాలో పోలీస్ శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ ఖమ్మం రీజనల్ మేనేజర్ బీర రాజశేఖర్ బీమా క్లెయిమ్లను లబ్ధిదారులకు అందజేశారు. 20 లక్షల పిఎఐ క్లెయిమ న్ను బి. హిమావతి స్వర్గీయ నాగిరెడ్డి భార్యకు అందజేశారు. అలాగే 2 లక్షల పిఎం జెజెబిబై బీమా క్లెయిమ్ చెక్కును బత్తుల సుజాత, స్వర్గీయ గోపాలకృష్ణ భార్యకు అంద జేశారు. ముత్తగుడెం ప్రజలు ఈ కార్యక్రమం తమ గ్రామంలో జరగడం ఎంతో సంతోషంగా ఉందని, బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రీ కెవైసి ప్రక్రియను సులభంగా పూర్తి చేయడంలో సహాయపడినందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికభద్రతపై అవగాహన కల్పించడంతో పాటు, లబ్ధిదారులకు నేరుగా సహాయం అందించడం జరిగింది.



# ఏరియా ఆసుపత్రిలో మెగా వైద్య శిబిరం...

## - శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త) :**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మాతృ వందన పథకం ఎనిమిదవ జాతీయ పోషణ మాసం పథకం కింద సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మెగా వైద్య శిబిరాన్ని హాస్పటల్ సూపరెండెంట్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు బుధవారం ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి రెండో తేదీ వరకు హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నారు. ఈ క్యాంపుల్లో వచ్చిన వారికి వివిధ రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు ఇవ్వటానికి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తొలిరోజున ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి దాదాపు 100 మంది వరకు హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకుని మందులు తీసుకోవడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లకు హాస్పటల్ వైద్యులు డాక్టర్ సురేష్ ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు ఈ శిబిరం ఏర్పాటు చేయటం పట్ల ఎమ్మెల్యే దంపతులు ప్రభుత్వ వైద్యులు సూపరెంటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సీతారాం, వైద్యులు డాక్టర్ వసుమతి, డాక్టర్ హేమలత, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ సాత్విక్ డాక్టర్ సురేష్ డాక్టర్ ఖాసిం, డాక్టర్లను వారు అభినందించారు. అనంతరం నూతనంగా నిర్మించిన వంద పడకల హాస్పిటల్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను ఎమ్మెల్యే దంపతులు పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, పట్టణ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమలపాషా, పింగళి శామ్యూల్, సిసి అధ్యక్షులు అలవాల కరుణాకర్,కొత్తపల్లి శివ, ఈ వైద్య శిబిరంకు ప్రైవేట్ డాక్టర్లు పీడియాట్రిక్ డాక్టర్లు హాస్పటల్ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**కల్లూరు, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా కల్లూరు లోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ హరిత, మున్సిపాలిటీలో మేనేజర్ నాగేశ్వరరావు, రైతువేదికలో రూప, మార్కెట్ కమిటీ లో నీరజాదేవి, ఎంపీడీవో కార్యాలయంలో, చంద్రశేఖర్ తాసిల్దార్ కార్యాలయంలో పులి సాంబశివుడు, సబ్ కలెక్టర్ కార్యాలయంలో అజయ్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ అధికారులు, పలు పార్టీల ప్రతినిధులతో పాటు ఆయా కార్యక్రమాలలో భాగంగా సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దినోత్సవం ప్రత్యేకతను అధికారులు వివరించారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ఃతెలంగాణ ప్రజా పాలన దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం వివిద ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలలో జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, సబ్ ట్రెజరరీ కార్యాలయం వద్ద ఎస్.టి.ఓ యాలాద్రి, మండల వ్యవసాయశాఖ కార్యాలయం నందు ఏవో యం.రాధ,పోలీసు



స్టేషన్ నందు ఎస్సై పి. సంతోష్, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ కే.రామరావు, స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ నందు సిఐ జగన్నాధరావు, పైనంపల్లి పిఎసిఎస్ నందు ఆ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నాచేపల్లి పిఎసిఎస్ నందు ఆ సొసైటీ అధ్యక్షుడు తన్నీరు



సత్యనారాయణ,బోదులబండ పిఎసిఎస్ నందు ఆసొసైటీ అధ్యక్షుడు అనంతు కాశయ్య జాతీయ త్రివర్ణ పతాకాలను ఎగురవేసారు. అలాగే, స్దానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జాతీయ పతాకాలను ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

# విద్య వైద్య రంగానికి పెద్దపీట

**తిరుమలాయపాలెం, (ప్రభాత వార్త)**

తెలంగాణ రాష్ట్రంలో మహిళల, పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసిందని, ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు మహిళల పిల్లల ఆరోగ్యం పై స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని 15 రోజులపాటు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించి కుటుంబంలో తల్లి పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా వైద్య సిబ్బంది సేవలందించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆరోగ్యకరంగా జీవించేందుకు ప్రభుత్వం వైద్య విద్యా రంగానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మహిళల పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా చేపట్టిన స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలో తిరుమలాయపాలెం మండలాన్ని ఎంచుకున్నట్లు వైద్య విధాన పరిస్థితుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, 15 రోజులపాటు కుటుంబంలో మహిళల పిల్లల ఆరోగ్యం పై వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి పూర్తి ఆరోగ్య సంరక్షణ చేపడతారని ఆయన అన్నారు. ప్రధానమంత్రి మహిళల పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లే రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ, మహిళల పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ఆయన అన్నారు. తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ ను 30 పడకల ఆసుపత్రి నుంచి 50 పడకల ఆసుపత్రిగా మార్చమని అతి త్వరలో వైద్య విధాన పరిషత్ లో కొత్త స్కానింగ్, ఎక్స్ రే మిషన్లు, డెంటల్ చెయిర్ నెలాఖరుకు ఏర్పాటుచేయనున్నట్లు ఆయన తెలిపారు. వైద్య అధికారులు సిబ్బంది ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు దేవుళ్ళతో సమానం అని భావిస్తారని, అలాంటి పవిత్ర మిత్రులు ఉండి విధుల పట్ల నిరక్ష్యం వహించొద్దని ఆయన కోరారు. నిరుపేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆరోగ్య పరంగా కోలుకున్నట్లయితే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని, అప్పుడు మీరు చేసే వృత్తిపట్ల ప్రభుత్వానికి నమ్మకంతో పాటు సంతృప్తి కలిగిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని కోరారు. అనంతరం



వైద్య విధాన పరిస్థితుల్లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తిరుమలాయపాలెం ములకలపల్లి బ్రిడ్జి పనులకు కోటి 50 లక్షల వ్యయంతో మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం!!హెచ్ఓ డా. చందు నాయక్, వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాసరావు, డా. వైదేహి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, బీరోలు సొసైటీ చైర్మన్ రామ సహాయం నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్ నాయక్, కొప్పుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా మూడు విడతలుగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం :పొంగులేటి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి బాగలేకున్నా అభివృద్ధి ఎక్కడా ఆగకుండా చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం మూటాపురం, రాజేశ్వరపురం, కొత్తకొత్తూరు, బైరవునిపల్లి గ్రామాలలో అంతర్గత రహదారులకు ఆ శంకుస్థాపన చేశారు. నేలకొండపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ను ప్రారంభించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 21 నెలలో అనేక సంక్షేమ పథకాలు చేసి నిరూపించామని ఆయన చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసినట్లు తెలిపారు. ఉచిత విద్యుత్, రూ.500 లకు గ్యాస్ అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతీ నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేసినట్లు చెప్పారు. ఇంకా అర్హత



కలిగిన వారికి మూడు విడతలుగా ఇందిరమ్మ ఇళ్ల ను అందిస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో మీరు దీవించిన ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు ఆయన చెప్పారు. నిరుపేదలకు సన్న బియ్యంను అందిస్తున్నట్లు చెప్పారు. లక్షలాది మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు ఆయన చెప్పారు. 11 లక్షల కార్డులు కొత్తగా. అందించగా మరో 15 లక్షల కార్డులలో మార్పులు చేర్పులు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మావిడి వెంకన్న, జెరిపోతుల సత్యనారాయణ, మేళ్లచెరువు నాగేశ్వరరావు, బచ్చల కూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, రావెళ్ళ కృష్ణారావు, గుండా బ్రహ్మం, వాసంశెట్టి వెంకటేష్, కడియాల నరేష్, వేగినాటి లక్ష్మీ ్ర నరసయ్య, కొమ్మూరి నరేష్, మీసా నాగేశ్వరరావు, కట్టేకోల నాగేశ్వరావు, ఆరెకట్ల గురవయ్య , గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి సొసైటీలో ప్రజాపాలన దినోత్సవం

**కారేపల్లి : సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం కారేపల్లి సొసైటీలో నిర్వహించారు. సొసైటీ ఆవరణంలో జాతీయ జెండాను సొసైటీ 2చెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అవిష్కరించారు. రైతులకు మరిన్ని సేవలు అందించటానికి సొసైటీ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీవో) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాని ద్వారా రైతులకు కావల్సిన పనిముట్లు అందుబాటులో ఉంచటం జరుగుతుందన్నారు. దీనిలో రైతులు రూ.2వేలు వాటాధనం చెల్లించి సభ్యులు చేరవచ్చన్నారు. సభ్యుల వాటాధనంకు సమానంగా కేంద్ర ప్రభుత్వం గ్రాంటు మంజూరు చేస్తుందన్నారు. వీటితో రైతులకు కావల్సిన వస్తువులను కొనుగోలు చేసి వాటిని తక్కువ అద్దెకు ఇవ్వటం జరుగుతుందన్నారు. దాని వచ్చిన పైకాన్ని వాటాదారులకు పంచటం జరుగుతుంని తెలిపారు. యూరియా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని దూర ప్రాంత రైతులకు గాంధీనగర్‌లో సేల్ పాయింట్‌ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.




## ఘనంగా మోడీ పుట్టినరోజు వేడుకలు



**నేలకొండపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవమును పురస్కరించుకొని బుధవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులిహోర పంపిణీ చేశారు. అలాగే, పలు ప్రదేశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నే కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ .షరీఫుద్దీన్, బిజేపి జిల్లా నాయకులు భవనాసి దుర్గారావు, మండల బిజేపి ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవింద రావు, బాజా రామకృష్ణ, మండల ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, బిజేపి మండల నాయకులు సయ్యద్ మోహినూద్దీన్, కాళంగి వెంకటేశ్వర్లు, కందరబోయిన వెంకటరమణ, కళ్యాణం నాగేశ్వరరావు, కొండా హర్షవర్ధన్, పిట్టల సూరిబాబు, గెల్లా నాగసాయి, దేశబోయిన వేణుబాబు,గుండెపొంగు క్రాంతి, కందరబోయిన గోపి, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన భోజనము అందించాలని, గురుకుల పాఠశాలలో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల ను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనీఖీ చేశారు. వంట గదులను, డైనింగ్ హాలు, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థుల వద్ద కు వెళ్లి వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని క్షేత్ర స్థాయిలో ఆయన తెలుసుకున్నారు. శానిటేషన్ ఇంకా చేయాల్సి ఉందని ఆయన ఆదేశించారు. రికార్డులను తనీఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యం. యర్రయ్య గురుకులంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాదులు రాకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు, నాణ్యమైన భోజనంను అందించాలని అన్నారు. మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఇంట్లో ఉండే భావనను గురుకులం కల్పించాలని ఆయన చెప్పారు గురుకులంలో శానిటేషన్ ను పూర్తి స్థాయిలో చేయించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల బి.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఘనంగా విమోచన దినోత్సవం

**కూసుమంచి, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త) :**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం తెలంగాణ విమోచన దినం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహించారు. కూసుమంచి మండలం నుండి హెల్పింగ్ హ్యాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ బాధ్యులు ఉదయ్ కిరణ్, సాయికుమార్, వంశీ, ప్రదీప్, రాజేష్, సాయి కుమార్, రవీందర్, నాగరాజు, వినోద్ లు కూసుమంచి కళాశాల విద్యార్థుల ప్రతిభను, సృజనాత్మకతను పెంపొందించేందుకు, తెలంగాణ చరిత్ర మూలాలను విద్యార్థులకు తెలియచేస్నేదుకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ పెన్నులను కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు చేతుల మీదగా అందచేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు మాట్లాడుతూ స్వలాభం లేకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించినందుకు స్వచ్ఛంద సంస్థ యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం అభివృద్ధి దిశగా భారీ అడుగులు

**సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త, సెప్టెంబర్ 17:

నగరంలోని అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాలను కూడా సమానంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం నగరపాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ - కైకొండాయగూడెం లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి, నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి శంఖుస్థాపన చేశారు.కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం...రూ.133.4 లక్షల వ్యయంతో 6 సిసి రోడ్లురూ.176.1 లక్షల వ్యయంతో 9 సిసి రోడ్లుమొత్తం రూ.309.5 లక్షలతో 15 సిసి రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారంఅభివృద్ధి నుండి వెనుకబడిన కాలనీలకు ఊరట....మంత్రి మాట్లాడుతూ - "1వ డివిజన్ లోని మారుతినగర్, బాలాజీనగర్ పరిధిలో 8 కాలనీలు ఇప్పటివరకు అభివృద్ధి కి నోచుకోలేదు. ప్రజా ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాంతాల్లో పనులు ప్రారంభించాం. మళ్లీ వర్షాకాలం రాకముందే అన్ని రోడ్లను పూర్తి చేస్తాం. అనంతరం డ్రెయినేజ్ పనులు కూడా చేపడతాం" అని తెలిపారు.హామీలు నెరవేర్చడమే లక్ష్యం.. .రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా ప్రజలకు ఇచ్చిన ఒక్క మాటను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు."భవిష్యత్తులో ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నగరపాలక సంస్థ డీఈ ధరణి కుమార్, ఏఈ నరేంద్ర తేజ, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్‌ల పక్షాన ఉంటాం

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని టీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి కి వినతి**

ఖమ్మం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త::

మా ప్రభుత్వం ఎల్లప్పుడూ జర్నలిస్ట్ ల పక్షానే ఉంటుందని, ఎవరి పైన తప్పుడు కేసులు పెట్టబోదని జర్నలిస్టులు కూడా తమ విధులను బాధ్యతతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఖమ్మంలోని ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ సాంబశివరావు, మరో ఇద్దరు రిపోర్టర్లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తోందని పేర్కొన్నారు. జర్నలిస్టులపై నమోదు చేయబడిన కేసులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, ఐజేయు జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టీజీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కలవకొలను హరీష్ రాజు, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, పొన్నెబోయిన పానకాలరావు, కిరణ్, నరేష్, బండారు శేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పాషా, జోషేప్ తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన కామ్రేడ్స్




**పాత బస్టాండ్ నుంచి జెడ్పీ హాల్ వరకు సీపీఐ భారీ ర్యాలీ**

**సాయుధ పోరాటం లేకుంటే తెలంగాణ మరో కాశ్మీర్" - హేమంతరావు వ్యాఖ్యలు**

**జమిందార్లు, జాగిర్దార్ల అణచివేతకు ఎదురు నిలిచిన ప్రజలు**

**కమ్యూనిస్టు యోధులపై యూనియన్ సైన్యాల దాడి - చరిత్ర వాస్తవం**

**అమరుల త్యాగాలను స్మరించుకుంటూ కొత్త పోరాటాలకు సిద్ధం కావాలి"**

**సభలో సిపిఐ రాష్ట్ర నేతల సమూహం హాజరు**




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :

ఎర్రజెండాలు, ఎర్రకమీసులు, నినాదాలతో వైరా రోడ్ మార్మోగింది. పాత బస్టాండ్ నుంచి జెడ్పీ మీటింగ్ హాల్ వరకు దిశ। శ్రేణులు కదం తొక్కాయి. వందలాదిగా తరలివచ్చిన జనసేవాదళ్ కార్యకర్తలు ఎర్ర పతాకాలు ఊపుతూ సాగిన ప్రదర్శన నగర ప్రజలను ఆకట్టుకుంది.జెడ్పీ మీటింగ్ హాల్‌లో జరిగిన సభలో దిశ। జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు మాట్లాడుతూ - "కమ్యూనిస్టుల త్యాగాల వల్లే తెలంగాణ భారతదేశంలో విలీనమైంది. చరిత్రను వక్రీకరిస్తే జాతి క్షమించదు. సాయుధ పోరాటం లేకుంటే తెలంగాణ మరో కాశ్మీర్‌గా మారేది" అని స్పష్టం చేశారు.ఆయన మాట్లాడుతూ - నిజాం పాలనలో జమిందార్లు, జాగిర్దార్లలో 95 శాతం హిందువులే అని, వారే ప్రజలను అణచివేశారని గుర్తు చేశారు. 1947 సెప్టెంబర్ 11న రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి పిలుపుతో ప్రజలు కర్రలు, గొడ్డళ్ళతో నిజాం అణచివేతకు ఎదురు నిలిచారని వివరించారు. "యూనియన్ సైన్యాలు నిజాంకు వ్యతిరేకంగా కాకుండా కమ్యూనిస్టు యోధులనే అణచివేశాయి" అని ఆరోపించారు."ఎవరు ఏమి చెప్పినా కమ్యూనిస్టుల పోరాటం లేకుండా విలీనం జరగేది కాదు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రైతు, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక అసమానతలపై కొత్త పోరాటాలకు సిద్ధం కావాలి" అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నేతలు మహ్మద్ మోలానా, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, బి.జి. క్లైమెంట్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజారోగ్యం పట్ల ఆసుపత్రులు అంకితభావంతో పని చేయాలి

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమ నిబంధనలు పాటించాలి**

**వారం రోజుల పాటు జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులను వైద్య అధికారులు తనిఖీ చేయాలి**

**ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్య సేవలు పట్ల సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం**

ఖమ్మం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ప్రజారోగ్యం పట్ల ఆసుపత్రులు అంకిత భావంతో పని చేయాలని డిప్యూటీ సిఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్కమల్లు బుధవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, వైద్య అధికారులతో కలిసి వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షి ంచారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ప్రభుత్వ, 627 ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలకు అంకితభావంతో మంచి సేవలు అందించాలని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఎన్ని అవాంతరాలొచ్చినా ప్రజలకు ఇబ్బంది కావొద్దన్న ఆశయంతో చాలా ఆసుపత్రు లను ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ పరిధిలో చేర్చుకొని జిల్లా స్థాయిలో కోఆర్డినేటర్ ల ద్వారా మానిటరింగ్ చేస్తూ కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించిందని అన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఇన్స్టిట్యూట్లు, ఆసుపత్రులు ఆధునిక సౌకర్యాలతో పాటు క్లినికల్ ఎష్టాబ్లీష్మెంట్ చట్టం ప్రకారం నియమ నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి పోల్యూషన్ బోర్డ్ సర్టిఫికెట్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ లో నాణ్యతలు పాటించాలని, పేషంట్ కు, పేషంట్ తో పాటు వచ్చేవారికి ఆసుపత్రు లలో కనీస సౌకర్యాలు తప్పక కల్పించాలని, వైద్య సేవలకు, సర్జరీలకు తీసుకునే చార్జెస్ ను రాక్ రేట్స్ చార్ట్ ప్రజలకు కనపడే విధంగా అందుబాటులో ఉంచాలని అన్నారు.వైద్యశాఖ అధికారులు మరో వారం రోజుల పాటు కనీస అవసరాలు, ట్రీట్మెంట్ ప్రోటోకాల్ పద్ధతి, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమ, నిబంధనలు ప్రైవేట్ ఆసుపత్రులు పాటిస్తున్నారా లేదా అని తనిఖీలు చేయాలని, ప్రజలకు సరైన వైద్యం అందించని, కనీస వసతులు లేని ఆసుపత్రులను, ప్రజల నుండి ఆరోపణలు వచ్చిన ఆసుపత్రులను గుర్తించి రూల్స్ కు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని, వైద్య అధికారులు అప్రమత్తంగా వుండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.కళావతి బాయి, గవర్నమెంట్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.నరేందర్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.చందు నాయక్, ఆరోగ్యశ్రీ జిల్లా మానేజర్ శ్రీనివాస్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోయం గంగులు కి ఘన నివాళి

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ గంగులు కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. మండల పరిధిలోని జమీందారు బంజర్ గ్రామంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ ముగింపు సందర్భంగా సోయం గంగులకు స్మారక స్థూపం వద్ద సీనియర్ నాయకులు దొడ్డ లక్ష్మీ నారాయణ పార్టీ జెండా ఆవిష్కరించారు. జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోరాటయోధుడు మన్యంపులి సోయం గంగులు 1944 సంవత్సరం నుండి 1952 సంవత్సరం వరకు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి,విముక్తి కోసం మట్టి మనుషుల నాయకత్వంలో వీర



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నాయకత్వంలో జరిగిందని ఆ పోరాటంలో నైజాం సైన్యం, రజాకార్లు, కాల్పుల్లో 1500 మంది నాయకులు నెహ్రూ సైన్యం 2500 మంది మొత్తం 4000 మంది నాయకులు బయ్యారని, ఈ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమి లేని వారికి పంచారని, మూడువేల గ్రామాల విముక్తి చేయడం జరిగిందని ఆనాటి జమీందారీల యొక్క ఆకృత్యాలు ఆగడాలను వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టులు నాయకత్వం మట్టి మనుషులు తరఫున పోరాటం చేసి విముక్తి చేసి పేదలకు భూములు పంచారని ప్రపంచంలోనే గొప్ప పోరాటంగా నిలిచిందన్నారు. ఈ తరుణంలో తెలంగాణ ప్రాంతం కమ్యూనిస్టు పరిపాలన ఉంటుందని ప్రధాని నెహ్రూ సైన్యాన్ని దింపి ప్రజలపై కాల్పులు జరిపి పేదల దగ్గర నుండి భూములను తిరిగి భూస్వాములకు భూమి అప్పచెప్పే ప్రయత్నం చేసిందన్నారు. బిజెపి చరిత్రను వక్రీకరిస్తుందని దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సోయం గంగులు తుపాకీ పట్టి జమీందారీలు, జాగిర్దారులు ఆగడానికి వ్యతిరేకంగా పేద ప్రజల తరఫున పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. కార్యక్రమంలో మండల సభ్యులు రావుల శోభన్ బాబు, మోరంపూడి కేశవరావు, కొప్పుల శ్రీనివాసరావు , కొలికి పోగు శ్రీనివాసరావు, సిహెచ్ బ్రహ్మయ్య, మురహరి రఘు, ఎస్.కే .నభి, వెంకటేశ్వరరావు, మడకం నాగేంద్ర ,ఎస్. అరుణ ,రావూరి బ్రహ్మం, కాంతమ్మ ,మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



సెప్టెంబర్ 17 వ తేదీన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విశ్వకర్మ జయంతి ని పురస్కరించుకుని దమ్మపేట విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఆ సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. దమ్మపేట మండల కేంద్రంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం వారు విశ్వకర్మ ఘనతను చాటుతూ దమ్మపేట నుండి మందలపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. తొలుత శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం లో విశ్వకర్మ ఘనతను చాటుతూ ఆ సంఘ నాయకులు పురోహితులు గురుస్వామి శ్రీరాముల నరసింహ చారి జండా ఎగరవేశారు. సంఘం అధ్యక్షులు దాసరోజు రామారావు జ్యోతి ప్రజ్వలన చేయగా, విశ్వబ్రాహ్మణ పురోహితులు, గురు స్వామి, పట్టణ అధ్యక్షులు, విశ్వకర్మ భగవానునికి ధూప, దీప నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మలను నుద్దేశించి మాట్లాడుతూ విశ్వకర్మ యజ్ఞమహోత్సవ విశిష్టత గురించి, విశ్వకర్మ లేనిది విశ్వంబు లేదని అన్నారు. విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 ను సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎస్బిఐ మేనేజర్ సైదులను సంఘ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కోడూరు నాగేశ్వరరావు, కందుకూరి వేణు, దాస రోజు పుల్లయ్య, పారేపల్లి నరేష్, వెంగళం హరీష్, అంజి దాసరోజు హరీష్ ,దాశరధి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపియం నాయకురాలు గోళ్ళ రాజమ్మ మృతి!!

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

:నేలకొండపల్లి పట్టణ సిపియం పార్టీ సీనియర్ నాయకురాలు గోళ్ళ రాజమ్మ (రాజక్క) ( 68) బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొద్ది రోజులుగా ఆమె తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. మృతురాలు రాజమ్మకు భర్త గోళ్ళ కృష్ణమూర్తి, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. రాజమ్మ మృతి చెందారన్న సమాచారం తెలుసుకున్న సిపియం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మృతురాలు గోళ్ళ రాజమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు రాజమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ అందరి చేత రాజక్క అంటూ ఆప్యాయంగా పిలిపించుకున్న రాజమ్మ ఆకస్మికంగా మరణించడం బాధాకరమన్నారు.



రాజక్క ఎర్రజెండా కోసం నిత్యం పరితపించేదని, ఎక్కడ పార్టీ మీటింగ్ జరిగిన ఎర్ర చీర ధరించి ఉత్సాహంగా ముందు నడిచేదన్నారు. ఎప్పుడు చూసినా నవ్వుతూ ఉత్సాహంగా కనిపిస్తూ అందరినీ ఆప్యాయంగా పలకరించేదన్నారు. ప్రతి ఒక్కరి తలలో నాలుకలా మెదులుతూ తోబుట్టువుల భావించే రాజక్క తన చివరి శ్వాస వరకు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. నేడు ఆమె మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపియం పార్టీ జిల్లా నాయకురాలు బండి పద్మ, గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. వి. రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, కొత్త రమేష్, రచ్చ నరసింహారావు, బొడ్డు మధు, బెల్లం లక్ష్మి, దండా సూర్యనారాయణ, రావెళ్ళ సుదర్శన్ రావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, సిపియం గ్రామ శాఖ సెక్రెటరీలు కూచిపూడి శ్రీదేవి, కె.వి.చారి, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, మాజీ ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్ , స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు,వ్యాపార ప్రముఖులు ఎర్ర నాగేశ్వరరావు, గెల్లా జగన్ మోహన్ రావు, కందిమల్ల హరిబాబు, గూడవల్లి రామ బ్రహ్మం, దగ్గుల అంజిరెడ్డి తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# అదనపు కట్నం వేధింపు కేసులో నిందితునికి ఆరు నెలల జైలుశిక్ష..

*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

అదనపు కట్నం వేధింపు కేసులో నిందితునికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మై స్టేట్ కే సాయిశ్రీ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి జూలూరుపాడు మండలం బేతలపాడు పంచాయతీ పంతులు తండా మాలోతు అరుణ తన వివాహము 2012 జూన్ 14న చుంచుపల్లి మండలం నంద తండాకు చెందిన మలోత్ జానకిరామ్‌తో వివాహం జరిగినదని వివాహ సమ్మయన నాలుగు లక్షల రూపాయల ఖర్చులు, ఆరు తులాల బంగారం, హీరో హోండా గ్లామర్, రూ.50000 గృహ ఉపకరణాలు తన భర్త మాలోతు జానకిరామ్‌కు ఇచ్చారని, ఒక సంవత్సరం పాటు సజావుగా కాపురం చేశారని తర్వాత త్రాగుడు, చేయి చేసుకోవడం, మానసికంగా, శారీరకంగా వేధిస్తూ మరో పెళ్లి చేసుకుంటాను, అంగీకరించాలని కొట్టేవాడని తన భర్త మాలోతు జానకిరామ్ కు మద్దతుగా తన అత్త సోనా కూడా అదనపు కట్నం తెస్తే నే కాపురం చేస్తావు, లేదా రెండో పెళ్లి చేస్తాను అని బెదిరించే దని తన అత్తకు మద్దతుగా ఆడబిడ్డ భూక్యా విజయ ,ఆమె కుమారులు మోహన్ , యోగేష్ లు అదనపు కట్నం తేవాలని వేధించే వారని పెద్ద మనుషుల పంచాయతీ చాలాసార్లు జరిగినప్పటికి ని తనను సరిగ్గా చూసుకోలేద ని, వారు అందరూ కలిసి తనను ఇంటి నుండి పది నెలల క్రితం వెల్లగొట్టార ని 2016 నవంబర్ 26 న అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఈ రాజేష్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం అనంతరం కోర్టులో ఐదుగురిపై ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 10 మంది సాక్షులను విచారించారు. మలోత్ జానకి రాము పై నేరము రుజువు అయినందున ఆరు నెలల జైలు శిక్ష, రూ. 2000/ జరిమానా విధించి మీగత వారు మాలోతు సోనీ భూక్య విజయ, భూక్య మోహన్, భూక్యా యోగేష్ లపై నేరం రుజువు కానందున కేసు ను కొట్టి వేశారు. ఏ.పి.పీ. విశ్వశాంతి ప్రాసిక్యూషన్ ను నిర్వహించారు. ప్రస్తుత జూలూరుపాడు ఎస్సై బి. రవికుమార్, కోర్టు నోడల్ ఆఫీసర్ ఆర్. ప్రభాకర్, లైజన్ ఆఫీసర్ శ్రీనివాస్, కోర్టు పిసి (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి. ఉపేందర్ రావు లు సహకరించారు.

# కామేపల్లి లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

*కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

:తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన కామేపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు.వే డుకలను పురస్కరించుకొని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సిహెచ్ సుధా కర్,మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో జీ.రవీందర్, రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి, ఎం ఆర్ సి లో ఎంఈఓ జి.వెంకట్,పీహెచ్సీలో డాక్టర్ నెల్లూరి చందన, పశు వైద్యశాలలో డాక్టర్ జి.నాగులు, శాఖ గ్రంధాలయంలో లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి,సొసైటీ కార్యాలయంలో చైర్మన్



పుచ్చకాయల వీరభద్రం జాతీయ పతాకా లను ఆవిష్కరించారు.వేడుకల విశిష్టత ను వివరించారు.స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,మండల ప్రజా పరిష త్ పర్యవేక్షకులు తన్నీరు నరేందర్,సీని యర్ అసిస్టెంట్ మైలవరపు సాంబశివ రావు,డిటి రఫీ, ఏపీఎం వెంకట రామారా వు, ఏపీవో అద్దంకి శ్రీ రాణి, డాక్టర్ శిరీష,ఫార్మసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు,గ్రామ పెద్ద లు అంతోటి అచ్చయ్య,అజ్మీర రాందాస్ నాయక్, భూక్య సుమన్, భూక్య సీతారా ములు, అజ్మీర లక్ష్మణ్,భూక్య శ్రీను నాయ క్, జర్పుల రామారావు,దీవెల రంగయ్య , పాటిబండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు.అదేవిధంగా ప్రజా పాలన దినోత్స వ వేడుకలను పాఠశాలలు,కళాశాల, అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, ప్రధాన సెంటర్లలో ఘనం గా నిర్వహించారు.

# ఎన్ హెచ్ ఆర్ పి సి రాష్ట్ర పిఆర్ఓగా జాలే శ్రీను యాదవ్ నియామకం

*కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ( పి ఆర్ ఓ) గా కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన జాలే శ్రీను యాదవ్ ను నియమిస్తూ ఎన్ హెచ్ ఆర్ పి సి రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీ ని యామక పత్రం బుధవారం హైదరాబాద్ లో అందజేశారు.ఈ సందర్భంగా జాలే శ్రీను యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా సలహాలు సూచనలు అందిస్తూ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా ప్రజలకు అం దుబాటులో ఉంటానని వెల్లడించారు.స మాజంలో జరిగే అసమానతలు,అవకత వకలు అసాంఘిక కార్యకలాపాలపై ప్రశ్ని స్తూ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు.తనపై నమ్మ కంతో తెలంగాణ రాష్ట్రం పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా నియమించిన పెద్దలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణ ప్రజలకు సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే



*కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*
తెలంగాణ సాయుధ పోరాటానికి సెప్టెం బర్ 17న జరిగింది విద్రోహ దినమని సిపి ఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా నాయకులు కోలేటి నాగేశ్వరరావు,పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాస్ లైన్ జిల్లా నా యకులు ఎన్ వి రాకేష్ వెల్లడించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో బుధవారం సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాటానికి జరిగిన విద్రోహ దినం సభ జరిగింది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నేతలు మాట్లాడుతూ చరిత్రను నిర్మించలేని ఆర్ ఎస్ఎస్, బిజేపీ పార్టీలు చరిత్రను వక్రీక రించడం అవివేకం మని అన్నారు. నిజాం నవాబు రజాకార్ల అరాచకాలకు, పల్లెల్లోఓ దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారి, జాగీర్దార్ లు సాగించిన క్రూరత్వాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో భూమికోసం, భూక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం మహత్తర తెలంగా ణ గేరిల్లా సాయుధ రైతాంగ పోరాటం విరోచితంగా జరిగిందని తెలిపారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది వీరులు అమరులయ్యారని, 10 లక్షల ఎకరాల భూములను ప్రజలు స్వాధీనం చేసుకొని నిరుపేదలు పంచుకున్నారని పేర్కొన్నారు. మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యా లను నిర్మించుకున్నారని తెలంగాణ ప్రజలను నిజాం నవాబు, రాజాకార్లు సగ భాగం దోపిడీ చేస్తే, హిందువుల పేరుతో కొనసాగిన దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారిలు దోపిడీ, అరాచకాలు సగ బాగా నికి పైగా చేశారని ఆరోపించారు. కానీ బీజే పీ, ఆర్ఆర్ఎస్ ఈ పోరాటాన్ని హిందూ, ముస్లిం ల మధ్య జరిగిన పోరాటంగా చరిత్రకు మసి పూసి మారేడు కాయగా వక్రీకరిస్తూ యువత మేధళ్ళలో విష బీజా లు నాటుతున్నారని వారు అన్నారు. తె లంగాణ సాయుధ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు చేసే విష ప్రచారాన్ని యువత, తెలంగాణ స మాజం తిప్పికొట్టాలని వారు పిలుపుని చ్చారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు సాగించిన సాయుధ తిరుగుబాటుతో నిజాం నవాబు, ఖాసీం రిజ్వి సైన్యంతో పాటు గ్రామాల్లోని దొరలు, భూస్వాములు, పటేల్లు పలాయానం చిత్త గించారని ప్రజల పోరాటానికి తట్టుకోలేని నిజాం నవాబు లొంగిపోయారని తెలిపా రు. కమ్యూనిస్టులను తెలంగాణ ప్రజానీకా న్ని ఇబ్బంది పెట్టిన అలాంటి రోజు ప్రజల కు ముమ్మాటికీ విద్రోహమే అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు గుగులో తు తేజ, కేలోత్ లక్ష ్మణ్, ధరావత్ లక్ష ్మణ్, చల్లా రాజు, పి. సత్తిరెడ్డి, డి. విశ్వనాథం పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

*కోదాడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*



స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ కమిషనర్ రమాదేవి జెండా ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ ప్రజా పాలన తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ఒక కార్యక్రమమ న్నారు ప్రజా పాలన అంటే ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ సేవలను అందించడం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం, దీని ద్వారా ప్రజలు ప్రభుత్వానికి వివిధ పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు ఫారాలను సమర్పించవచ్చు. ఈ ఫారాల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి, అర్హులైన వారికి సేవలను అందిస్తారు. 2023 డిసెంబర్ 28న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు పెండం వెంకటేశ్వర్లు, గంధం యాదగిరి, ఖాజా గౌడ్, షాబుద్దీన్, తిప్పిరిశెట్టిరాజు ,కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, కర్రి సుబ్బారావు, పాశం శ్రీను, యేసయ్య, బాగ్దాద్ ,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్రమమును విజయవంతం చేయండి

## ఈనెల 18 నుండి మహిళలు, బాలికలకు వైద్య పరీక్షలు డాక్టర్ నెల్లూరి చందన

*కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*
కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్ర మమును గురువారం నుండి వచ్చే నెల 2 వరకు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నెల్లూరి చందన బుధవారం తెలిపారు. మహిళలు, 18 సంవత్సరాల వయసు వరకు ఉన్న బాలికలకు ఆరోగ్య సేవలు



అందించడ ము జరుగుతుందని తెలిపారు. ఒక ఇంటి లో మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుం బం మొత్తం ఆరోగ్యవంతమైన కుటుంబం గా ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుం దని అన్నారు. రక్తహీనత, డయాబెటిక్, హై పర్ టెన్షన్, క్యాన్సర్, డెంటల్ కేర్ ఎముక లకు సంబంధించిన, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు, ఇతర జబ్బులకు ప్రత్యేకమైన డాక్టర్ లు పరీక్షలు చేసి మందులు పంపి ణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 18న డెంటల్, 19న ఎముకలు, 20న కళ్ళు, 22 న గర్భిణీ స్త్రీలకు, 24న సాధారణ పరీక్షలు, 26న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, హెచ్ ఇ ఓ కే. వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

*మునగాల సెప్టెంబర్ 17 ప్రభాతవా*
ప్రజాపాలన దినోత్సవ వేడుకలు బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా



నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో జాతీయ పతాకాన్ని తహసిల్దార్ సరిత ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మునగాల పిఎసిఎస్ కార్యాలయం నందు చైర్మన్ కందిబండ సత్యనారాయణ, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ప్రవీణ్ కుమార్, మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ సైదయ్య గౌడ్, మునగాల గ్రామపంచాయతీ కార్యాలయం లో ప్రత్యేక అధికారి తహసిల్దార్ సరిత, జాతీయ జెండాను ఆవిష్కరించగా, మండలంలోని ఆయా గ్రామాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు ప్రత్యేక అధికారులు జాతీయ జెండాని ఆవిష్కరించి ప్రజాపాలన దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, ఎంపీఓ నరేష్, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జయపాల్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, గంధం సైదులు, చింతకాయల నాగరాజు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విలీన సభ పోస్టర్లు ఆవిష్కరణ



*కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాత వార్త:*
కామేపల్లి మండలం తాళ్ల గూడెం సెంటర్ లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో విలీన సభ పోస్ట ర్ ఆవిష్కరణ కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. కామేపల్లి, కారేపల్లి సబ్ డివిజ న్ కార్యదర్శి భూక్య శివ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడారు. దేశ పాలకులు ప్రజలపై కొనసాగిస్తున్న నిరం కుశ పాలన ధమనకాండానికి వ్యతిరేకంగా అనేక ప్రజ పోరా టాలు ముందుకు వచ్చాయని అన్నారు. ఈ పోరాట కాలంలో అనేక మంది విప్లవకారులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈనెల 24న బయ్యారంలో విలీన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు విప్లవ సంస్థల విలీన సభలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు జర్పల రామ్ సింగ్, సుంకరి బుచ్చయ్య, దంతాల నారాయణ, అజ్మేరా అశోక్ తదితరులు పాల్గొన్నా రు

## శ్రీరామ జన్మ నక్షత్రం సందర్భంగా విశేష పూజలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*
నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం సందర్భంగా బుధవారము అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేకాలు చేశారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఆలయం మండపంలో ఉత్సాహ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, అర్చన, పంచామృతాభిషేకాలు అత్యంత వైభవంగా వేదమంత్రాలతో కన్నుల పండువగా నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, మాశెట్టి సైదయ్య, చిత్తనూరి సత్యనారాయణ, కొప్పు లక్ష్మీ ్మనారాయణ గౌడ్, రవీందర్ రెడ్డి, మన్నెంగురువయ్య, కొణతం చిన్న సీతారామరెడ్డి, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, కుంకు చిన్నయ్య, గొల్ల సుధాకర్, జెట్టి వెంకన్న, కొణతంచిన్న లచ్చిరెడ్డి, పోల గాని భరత్, వెంకట్ రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ హమాలి కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త :*
వ్యవసాయ మార్కెట్ కమిటీ లో పనిచేస్తున్న హమాలీలకు, కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూ సీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ మార్కెట్ హమాలీల సమస్యల పరిష్కరించాలని కోరుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ కి హమాలీలతో కలిసి వినతిపత్రం అందించి అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక సంవత్స రాలుగా వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న హమాలి కార్మికుల కు మార్కెట్ ఆవరణంలో ఈ ఎస్ఐ హాస్పిటల్ నడుస్తున్నప్ప టికీ హమాలీలకు ఆ అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## వైభవంగా స్వామి వారికి లక్ష పుష్పార్చన

*యాదగిరిగుట్ట సెప్టెంబర్ 17 ప్రభాతవా*



యాదగిరిగుట్ట ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ ్మనరసింహ స్వామి వారి క్షేత్రంలో బుధవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు నిత్య పూజల అనంతరం ఆలయ అర్చకులు వైభవంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు. స్వామి అమ్మవార్లను బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి వివిధ రంగురంగుల పూలతో స్వామి అమ్మవార్లకు లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకట చార్యులు, ఉప ప్రధాన అర్చకులు మాధవాచార్యులు ప్రణీత్ కుమార్ చార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.